



19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

మంగళవారం 23 డిసెంబర్ 2025 పేజీలు 8




## శీతాకాల విడిది ముగించుకొని ఢిల్లీకి రాష్ట్రపతి పయనం

- హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ఘన వీడ్కోలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 22):** శీతాకాల విడిది ముగించుకొని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం ఢిల్లీకి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో నిర్వహించిన అధికారిక వీడ్కోలు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో కలిసి

మిగతా 2లో

### నిబంధనలతో మాకేం పని

# అంతా మా ఇష్టం



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 22) :** అంతా మా ఇష్టం.. మమ్మల్ని ఎవరు ఆపేది అనే తీరుగా అడ్డూ అదుపు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా సాగుతుంది ఇటుక బట్టీల వ్యాపారం. కుల్కచర్ల మండలంలోని ఘనాపూర్, రాంరెడ్డి పల్లి, గండి చెరువు, కుల్కచర్ల, అంతారం, గ్రామాలల్లో ఎక్కడపడితే అక్కడ పుట్ట గొడుగుల్ల ఇటుక బట్టీలు వెలుస్తున్నాయి. ప్రజలు నివసించే ప్రాంతాలకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఇటుక బట్టీలు

మిగతా 2లో



- పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఇటుక బట్టీలు
- అనుమతులు లేకున్నా జోరుగా వ్యాపారం
- నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీల నిర్వహణ
- పట్టించుకోని అధికారులు

# కొలువుదీరిన కొత్త సర్పంచ్‌లు

- ఉల్లాసంగా.. ఉత్సాహంగా ప్రమాణ స్వీకారాలు
- పాలక వర్గానికి సన్మానం చేసిన స్థానిక ఎమ్మెల్యేలు, నేతలు




**రంగారెడ్డి, మేజర్‌న్యూస్ (డిసెంబర్22) :** గ్రామ పంచాయతీల్లో కొత్త పాలక వర్గం కొలువుదీరింది. సోమవారం కొత్త సర్పంచ్‌లు, వార్డు సభ్యులతో ఎంపీడీవోలు, స్పెషల్ ఆఫీసర్లు, ఇంచార్జి ఆఫీసర్లు ప్రమాణ స్వీకారం చేయించారు. జిల్లాలో 526 గ్రామ పంచాయతీలు, 4682 వార్డు ఉండగా.. రాష్ట్ర ఎన్నికల సంఘం మూడు విడుతల్లో డిసెంబర్ 11, 14, 17న ఎన్నికలు మొదటి విడతలో174 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు జరగాల్సి ఉండగా.. 6 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. 168 పంచాయతీల్లో ఎన్నికలు నిర్వహించారు. అలాగే 1,530 వార్డు సభ్యులకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా 190 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 1,340 వార్డు స్థానాల్లో ఎన్నికలు జరిగాయి. సర్పంచ్, వార్డు సభ్యులు కలిపి మొత్తం ఐదు పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. ఉప సర్పంచ్ ఎన్నిక కూడా పూర్తిచేశారు. రెండో విడతలో

మిగతా 2లో



## పంచాయతీల్లో కొలువుదీరిన పాలకవర్గం

- పండుగలా ప్రమాణ స్వీకారాలు
- గ్రామాల అభివృద్ధికి కృషిచేయండి
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, మేజర్‌న్యూస్(డిసెంబరు 22):** ఎంతో కాలంగా ఎదురు చూసున్న తరుణం రానే వచ్చింది. గ్రామాలలో పాలకవర్గాల లేమితో అభివృద్ధి విషయంలో ప్రజలు కాస్త ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నూతన పాలకవర్గాల ప్రమాణస్వీకారాలతో ఆ సమస్యకు పులిస్టాప్ పడిందనే చెప్పవచ్చు. సుమారుగా రెండు సంవత్సరాల సుదీర్ఘ విరామం తరువాత గ్రామ పంచాయితీలకు నూతన పాలకవర్గాల రాకతో కొత్త కళ సంతరించుకుంది. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నిక ల్లో విజయం సాధించిన సర్పంచులు,

మిగతా 2లో

# నిబంధనలతో మాకేం పని

# అంతా మా ఇష్టం

*మొదటిపేజీ తరువాయి...*

తయారు చేయాలని నిబంధనలు ఉన్నా వాటిని వ్యాపారులు తుంగలో తొక్కుతున్నారు. వీరిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారు. అనుమతులు లేకున్నా ఇటుకల వ్యాపారం జోరుగా సాగుతోంది. ఒక్కో ఇటుకకు ఆరు నుంచి ఏడు రూపాయల చొప్పున వ్యాపారులు వసూలు చేస్తున్నా చాలామంది వ్యాపారులు ప్రభుత్వానికి నయాపైసా కూడా చెల్లించడం లేదు. వ్యాపారులు ఐదు శాతం (వ్యాట్) చెల్లించడం గాని అనుమతులు పొందడం లాంటివి చేయడం లేదని, దీంతో ప్రభుత్వ ఆదాయానికి పెద్ద మొత్తంలో గండి పడుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇటుకల తయారీ కోసం పొలాలు, గుట్టలలో, అటవీ ప్రాంతంలోని మట్టిని తవ్వి ఇటుకలు తయారు చేస్తున్నారు. మట్టిని తవ్వాలంటే భూగర్భ శాఖ, గ్రామ పంచాయతీ అనుమతి కూడా ఉండాలి. మండలాలలో కుప్పలు తెప్పలుగా ఇటుక బట్టీలు వెలిసినా ఏ ఒక్క దానికి అనుమతులు లేనట్లు తెలుస్తోంది. ఇటుకలు విక్రయించగా అమ్మకం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుత విలువ ఆధారిత పన్ను (వ్యాట్) వీటికి ఐదు శాతం ఉంటుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇటుక బట్టీల నిర్వహణ చేయాలంటే గ్రామ పంచాయతీ, రెవెన్యూ అధికారుల, కార్మిక శాఖ, విద్యుత్ శాఖ, రవాణా శాఖ, ఫారెస్ట్ తదితర శాఖల వద్ద అనుమతులు పొందాలి. ప్రజా నివాస ప్రాంతానికి కిలోమీ టర్ దూరంలో పంట పొలాలకు కనీసం వంద మీటర్ల దూరంలో, ప్రధాన రహదారికి 200 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ బట్టీల నిర్వహణ కొనసాగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇలా ఎటువంటి నియమాలు పాటించకుండా జనావాసాల మధ్య బట్టీలు ఏర్పాటు చేయడంతో దాని నుంచి వచ్చే కాలుష్యం వలన చాలా ఇబ్బందులు తలెత్తడంతో పాటు ఆరోగ్య సమస్యలు కూడా వస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు.

**అనుమతులు లేకున్నా బట్టీలకు కలప తరలింపు**

మండలంలో ఇటిక బట్టిలా యజమానులు తమ పలుకుబడితో వేప, చింత, మామిడి, చింత, తుమ్మ, కలపను అక్రమ మార్గంలో ఇటుకలను కాల్చేందుకు ఇటుక బట్టీలో పచ్చి కలపనువాడుతున్నట్లువిశ్వనీయ సమాచారం.

**బట్టీలలోనే మగ్గిపోతున్న బాల్యం**

6 నుంచి 14 సంవత్సరాలలో పిల్లలంతా విద్య హక్కు చట్టం ప్రకారం పాఠశాల లోనే ఉండాలి. కానీ ఇటుకలు తయారు చేసే కార్మిక పిల్లల బాల్యం మట్టిలోనే మగ్గుతుంది తల్లిదండ్రులతో పాటు పిల్లలు కూడా మట్టి పనిలోనే నిమగ్నం అవు తున్నారు. విద్యాశాఖ కార్మిక శాఖ అధికారులు పట్టింపు లేనితనంతో వారి బాల్యం బుగ్గిపాలవుతుంది ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు వెంటనే స్పందించి నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న పలువురు ఇటుకబట్టీల పైచర్యలుతీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# శీతాకాల విడిది ముగించుకొని ఢిల్లీకి రాష్ట్రపతి పయనం



*మొదటిపేజీ తరువాయి...*

రాష్ట్రపతికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు, మేడ్చల్ జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, అదనపు డీజీ మహేష్ మురళీధర్ భగవత్ తదితర ఉన్నతాధికారులు హాజరై రాష్ట్రపతికి వీడ్కోలు పలికారు. అనంతరం ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఢిల్లీకి బయలుదేరారు.

# పంచాయతీల్లో కొలువుదీరిన పాలకవర్గం

*మొదటిపేజీ తరువాయి...*

వార్డు సభ్యులు సోమవారం అధికారికంగా సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇందులో బాగంగా షాద్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా సోమవారం 153 గ్రామ పంచాయితీలలో సర్పంచ్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఇందులో 83 మంది పురుషులు సర్పంచులుగా ఉండగా, 70 మంది మహిళా సర్పంచులున్నారు. నియోజకవర్గంలోని కొత్తూరు, కేశంపేట, కొందుర్గు, ఫరూఖ్‌నగర్, చౌదరిగూడ, నందిగామ మండలాల్లో గ్రామపంచాయితీలను అధికారులు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఇంతకాలం పాలకవర్గాలు లేక వెలవెల బోయిన పంచాయితీ కార్యాలయాలు నూతనంగా రంగులతో కలకలలాడుతూ కనిపించాయి. గ్రామాలకు నూతన సర్పంచులు, వార్డు సభ్యుల రావడంతో అటు ప్రజలలోనూ ఇటు నూతన ప్రజా ప్రతినిధుల్లోనూ ఉత్సాహం నెలకొంది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంతో పల్లెలలో మళ్ళీ ప్రజా పాలన మొదలై నిలిచిన అభివృద్ధి పనులు ఊపందుకుంటాయని అందరూ బావిస్తున్నారు. నిమోజకవర్గంలోని పలు గ్రామాలలో జరిగిన సర్పంచుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై వారికి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలిచిన సర్పంచులకు అన్ని విదాల అండగా ఉంటానన్నారు. ప్రజా ప్రతినిధులంతా గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని సూచించారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు సాగాలని ప్రభుత్వ పరంగా అందరికీ సహకారం ఉంటుందన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని గ్రామాలలో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఓ పండుగ వాతావరణాన్ని సృష్టించిందనే చెప్పవచ్చు.

# కొలువుదీరిన కొత్త సర్పంచ్‌లు

*మొదటిపేజీ తరువాయి...*

చేవెళ్ల, కందుకూరు డివిజన్‌లోని 178 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా 13 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మొయినాబాద్ మండలం మినహా మిగతా ఆరు మండలాల్లో మొత్తం 13 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కాగా అందులో ఎనమిది సర్పంచ్ స్థానాలతో పాటు వార్డు సభ్యులు మొత్తం ఏకగ్రీవం అయ్యాయి. ఉప సర్పంచ్, సర్పంచ్ ఎన్నిక కూడా పూర్తి చేశారు. మిగిలిన 165 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. అలాగే 1540 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా 232 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 1306 వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. మూడో విడతలో ఏడు మండలాల్లో 173 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా 10 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 163 స్థానాలకు ఎన్నికలు జరిగాయి. అలాగే 1,590 వార్డు స్థానాలకు 142 స్థానాలు ఏకగ్రీవం కాగా మిగిలిన 1,448 వార్డుస్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించిన ఎన్నికలు కోర్టు కేసు ఉన్నందనా ఎన్నికలు నిర్వహించడం లేదు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం కొత్త సర్పంచ్‌లతో ప్రమాణ స్వీకారం చేయించారు.

**పంచాయతీల్లో పండగ వాతావరణం..**

కొత్త పాలక వర్గం ప్రమాణ స్వీకారం సందర్భంగా పంచాయతీల్లో పండగ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన అభ్యర్థులు ఒక రోజు ముందుగానే పంచాయతీలకు కొత్త రంగులు వేయించారు. కొన్ని చోట్ల స్లాబ్ బార్డర్లకు కాంగ్రెస్ రంగులు దిద్దారు. ప్రమాణ స్వీకరణకు ముందు దేవాలయాల్లో పూజలు నిర్వహించి ర్యాలీగా పంచాయతీ వద్దకు చేరుకున్నారు. చార్జ్ తీసుకున్న అనంతరం గ్రామానికి ఏమేం చేస్తామో చెప్పుకొచ్చారు. కొన్ని చోట్ల ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులకు, అథితులకు చికెన్, మటన్ తో భోజనాలు ఏర్పాటు చేశారు. అంతకు ముందు కొత్త పాలక వర్గాన్ని స్థానిక ఎమ్మెల్యేలు, నేతలతో పాటు గ్రామస్తులు సన్మానించి అభినందలు తెలిపారు.



**ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతా**
**రేగడి గణాపూర్ సర్పంచ్ తిప్పని మాధవి రాంరెడ్డి**

రేగడి గణాపూర్ గ్రామాన్ని మండలంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ తిప్పని మాధవి రాంరెడ్డి అన్నారు. సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి ఓటేసే గెలిపించిన గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు. గొంతులో ప్రాణమున్నంత వరకు గ్రామ ప్రజల కోసమే సేవ చేస్తానని చెప్పారు. గ్రామాభివృద్ధికి అందరూ సహకరించాలని తెలిపారు. 30 ఏళ్ల కింద మా గ్రామానికి రోడ్డు లేకుండే.. మట్టి రోడ్డు మాత్రమే ఉందన్నారు. 30 ఏళ్ల క్రితం మా నాన్న సర్పంచ్‌గా ఉన్నప్పుడు వేసిన రోడ్డు ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉందన్నారు. మిగతా రోడ్లన్నీ అనతి కాలంలోనే పాడై పోయినట్లు చెప్పారు. కాంట్రాక్టర్‌కు ఇవ్వకుండా రోడ్డు మేమే వేయడం జరిగిందన్నారు. డబ్బులు మిగలకున్నా పర్వాలేదని రోడ్డు నాణ్యతగా వేసినట్లు చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేర్చుతానని ఆమె తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గుడుపల్లి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బంధు మిత్రులు, కుటుంబ సభ్యులు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. సర్పంచ్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుడుపల్లి సుభాన్‌రెడ్డి, మల్గారి అంజిరెడ్డి, మల్గారి అలవేలు, మల్గారి డాక్టర్ సాయి తేజారెడ్డి, మల్గారి డాక్టర్ సి. చందనారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




కేక్ కట్ చేస్తున్న రేగడిగణాపూర్ సర్పంచ్ తిప్పని మాధవి రాంరెడ్డి

# ప్రమాదం రాకముందే అప్రమత్తత

▶▶ పరిశ్రమల్లో భద్రతే ప్రాణరక్ష ▶▶ ఐఓసీఎల్‌లో అగ్ని ప్రమాదాలపై మాక్ డ్రిల్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(డిసెంబర్ 22)ః జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ మార్గనిర్దేశకత్వంలో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో పరిశ్రమల ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యల్లో భాగంగా విస్తృత స్థాయి మాక్ డ్రిల్ నిర్వహించారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ చెర్లపల్లి స్మార్ట్ టెర్మినల్ లో సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి ఈ విన్యాసం జరిగింది. ఒక ట్యాంక్ నుంచి మరో ట్యాంక్‌కు ఆయిల్ పంపింగ్ సమయంలో ఓవర్‌ఫ్లో జరిగి అగ్ని ప్రమాదం సంభవించినట్లు సన్నివేశాన్ని రూపొందించి, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన నివారణ చర్యలు, భద్రతా జాగ్రత్తలపై ప్రాయోగికంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించాల్సిన విధానం, మంటల నియంత్రణ, ఆయిల్ లీకేజీ అరికట్టడం, పరిసర ప్రాంతాల భద్రత, ప్రజల రక్షణ వంటి అంశాలపై వివిధ శాఖల సమన్వయంతో చేపట్టాల్సిన చర్యలను స్పష్టంగా ప్రదర్శించారు. ఈ మాక్ డ్రిల్‌ను మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "పరిశ్రమల్లో సంభవించే ప్రమాదాలు ప్రాణనష్టం, పర్యావరణ నష్టానికి దారితీసే అవకాశం ఉంది. అందుకే ప్రమాదం రాకముందే ముందస్తు సిద్ధతే అసలైన రక్షణ. మాక్ డ్రిల్‌లతో శాఖల మధ్య సమన్వయం మెరుగుపడుతుంది. అత్యవసర వేళల్లో ఎవరు ఏ బాధ్యత తీసుకోవాలన్న స్పష్టత ఏర్పడుతుంది. పరిశ్రమల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి చోటు లేదు. ప్రజల ప్రాణభద్రతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డీఆర్ఎఫ్, ఆర్‌డీఎఫ్, వైద్య, అగ్నిమాపక, పరిశ్రమల, కాలుష్య నియంత్రణ మండలి, పోలీస్, ట్రాఫిక్, పౌర సరఫరాలు, పశుసంవర్ధక, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, జీహెచ్ఎంసీ, లాజిస్టిక్స్ శాఖల అధికారులు పాల్గొని ప్రమాద నివారణ చర్యలను అమలు చేశారు. సమాచార శాఖ ఆధ్వర్యంలో మీడియా పాయింట్ ఏర్పాటు చేసి, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా సమాచారం అందించడం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించారు. ఇలాంటి మాక్ డ్రిల్‌లు పరిశ్రమల పరిధిలో భద్రతా సంస్కృతిని మరింత బలోపేతం చేస్తాయని అధికారులు తెలిపారు.

# నూతన సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం : పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



పూడూర్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 22)ః నూతనంగా గెలుపొందిన సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డ్ నెంబర్ల చేత మండల ప్రత్యేక అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు.సర్పంచులు పదవి బాధ్యతలు చేపట్టారు.అనంతరం ఏర్పాటు చేసిన సన్మాన సభలు గ్రామస్తులు యువజన సంఘాల సభ్యులు బంధుమిత్రులు పెద్ద ఎత్తున శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.పూడూర్ మండల పరిధిలోని ఎన్కేపల్లి,అంగడిచిట్టంపల్లి గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పర్యటించి నూతనంగా గెలుపొందిన సర్పంచులు దయాకర్, యాదవ రెడ్డిలను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలందరి సహకారంతో గ్రామ అభివృద్ధి చేయాలని సూచించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయని తెలిపారు.ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లు,కరెంటు,క్రీడా ప్రాంగణాలు,వైకుంఠధామాలు, మిషన్ కాకతీయ లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాజీ సీఎం కేసీఆర్ చేపట్టారని సూచించారు.జనాభా ప్రతిపాదికన గ్రామాలకు నిధులు మంజూరు చేశామని తెలిపారు. గ్రామపంచాయతీలను అభివృద్ధి చేసి జిల్లాలోని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని తెలిపారు.అనంతరం ఎన్కెపల్లి సర్పంచ్ దయాకర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో గ్రామ ప్రజలు పెద్ద బాధ్యతను పెట్టారని అన్నారు.శక్తి వంచన లేకుండా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో అందరూ కలిసి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ మల్లేశం,మాజీ కో-ఆప్షన్ సభ్యులు అజిముద్దీన్,బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రైస్కాన్,పరిగి మాజీ ఏఎంసీ చైర్మన్ సురేందర్,మండల సీనియర్ నాయకులు వెంకటయ్య హకీమ్,ఉప సర్పంచ్ విజయ్ వార్డ్ నెంబర్లు రమేష్,నర్సింలు నాయకులు అనంతయ్య నర్సింలు చందర్ రవి కుమార్ యువజన సంఘాల సభ్యులు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎండిఏ పేరుతో అక్రమ వ్యాపారం

▶▶ అక్రమ వెంచర్లను ఎప్పటికైనా తొలగిస్తాం

▶▶ అలియాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ చంద్రశేఖర్






శామిర్‌పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 22)ః అనుమతులు లేని అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసి ప్రజలు మోసపోవద్దని అలియాబాద్ మున్సిపాలిటీ కమిషనర్ సోమవారం చంద్రశేఖర్ ఘాటుగా హెచ్చరించారు. మేడ్చల్ జిల్లా అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మలక్ పేట్ గ్రామం సర్వే నెం. 545, 141లలో అనుమతులు లేకుండా అక్రమ వెంచర్లు చేస్తున్నారని ఆయన స్పష్టం చేశారు.గతంలో మలక్ పేట్ గ్రామం గ్రామపంచాయతీగా ఉన్న సమయంలోనే సర్వే నెం.545లో ఏర్పాటైన కల్పనా వెంచర్ ను అక్రమమని నిర్ధారించి నోటీసులు జారీ చేసి పనులను నిలిపివేశారని గుర్తు చేశారు. అయితే మలక్పేట్ గ్రామం మున్సిపాలిటీలో విలీనం కావడాన్ని అవకాశంగా మార్చుకున్న అక్రమార్కులు మళ్లీ వెంచర్ పనులు ప్రారంభించి ప్లాట్ల విక్రయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. అధికారుల సెలవు దినాలను లక్ష్యంగా చేసుకొని వెంచర్‌లో టెంట్లు ఏర్పాటు చేసి, హెచ్ఎండిఏ తరహా బ్రోచర్లు చూపిస్తూ అమాయక ప్రజలను మభ్యపెడుతున్నారని తెలిపారు. మున్సిపాలిటీ అధికారులు నోటీసులు ఇచ్చి జెండాలు తొలగించినా, మరుసటి రోజే మళ్లీ జెండాలు ఏర్పాటు చేసి వెంచర్‌ను ముస్తాబు చేయడం అక్రమార్కుల దుస్సాహసాన్ని చూపుతోందన్నారు.హెచ్ఎండిఏ అనుమతి లేని వెంచర్ అయినప్పటికీ, హెచ్ఎండిఏ స్థాయిలో కలరింగ్ ఇస్తూ ప్లాట్లు అమ్ముకుంటున్నారని, అధికారుల సమన్వయ లోపంతో కొన్ని చోట్ల రిజిస్ట్రేషన్లు కూడా జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ,.. మలక్పేట్ గ్రామం సర్వే నెం. 545, 141లలో నిర్వహిస్తున్న వెంచర్లకు ఎలాంటి అనుమతులు లేవు. ప్రజలు ఇలాంటి అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేయకుండా అప్రమత్తంగా ఉండాలని, అక్రమ వెంచర్లను ఎప్పటికైనా తొలగిస్తామని తేల్చిచెప్పారు. అక్రమ వెంచర్లలో రిజిస్ట్రేషన్లు జరగకుండా శామిర్‌పేట సబ్‌రిజిస్ట్రార్‌కు, హెచ్ఎండిఏ అధికారులకు లేఖ రాస్తామని తెలిపారు.

# మూగజీవాల ఆరోగ్యానికి భరోసా

★ గౌడవెల్లిలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ



మేడ్చల్, మేజర్ న్యూస్ (డిసెంబర్, 22): గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని గౌడవెల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల పశు వైద్యాధికారిణి కల్పన మరియు ఆమె బృందం సమన్వయంతో చేపట్టారు. ఈ సందర్భంగా డా. కల్పన మాట్లాడుతూ, మూగజీవాల సంరక్షణకు ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రతి ఏటా గొర్రెలు, మేకలకు వ్యాధులు సోకకుండా నివారించేందుకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నివారణ టీకాలు, మందుల పంపిణీ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు నట్టల నివారణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా శ్రీకారం చుట్టినట్లు వివరించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 22 నుంచి 28 వరకు మేడ్చల్ జిల్లా అంతటా ఈ నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. రైతులు, పశుపాలకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ గొర్రెలు, మేకలకు తప్పనిసరిగా మందులు వేయించాలని కోరారు. అలాగే కార్యక్రమం విజయవంతంగా సాగేందుకు పశువైద్య సిబ్బందికి రైతులు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గౌడవెల్లి గొర్రెలు?మేకల సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, మల్లేష్, పశుపాలకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనపూర్ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో 24న బహిరంగ వేలంపాట



మేడ్చల్ మేజర్ న్యూస్ ( డిసెంబర్ 22)ః ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఘనపూర్ గ్రామంలో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానంకు సంబంధించిన కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, పార్కింగ్ తదితర అంశాలకు సంబంధించిన బహిరంగ వేలంపాటను ఈ నెల 24వ తేదీ ఉదయం 11 గంటల నుండి ఆలయ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఆలయ ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బహిరంగ వేలంపాటలో పాల్గొనదలచిన వారు ముందుగా కొబ్బరికాయల విభాగానికి రూ. 20,000, పార్కింగ్ విభాగానికి రూ. 5,000 ధారావత్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవలసిందిగా సూచించారు. ఈ వేలంపాటను దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు.వేలంపాటలో పాల్గొనే వారు తప్పనిసరిగా తమ ధ్రువీకరణ పత్రాలు వెంట తీసుకొని రావాలని, వేలంపాటలో విజయం సాధించిన వారి ధారావత్ సొమ్ము మినహాయించి, మిగిలిన పాల్గొన్న వారి ధారావత్ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తామని ఆలయ ప్రతినిధులు స్పష్టం చేశారు. భక్తులు, వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ యాజమాన్యం కోరింది.

## సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన అల్లాపూర్ గ్రామ సర్పంచ్ వడ్డే పెద్ద చెన్నప్ప



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 22)ః తాండూరు మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన వడ్డే చెన్నప్ప సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రత్యేక అధికారి నందిని రెడ్డి, కార్యదర్శి నాగ ప్రసాద్ ఆధ్వర్యంలో రమణ స్వీకారోత్సవం నిర్వహించారు. ఉప సర్పంచ్ గా కురువ శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు అనంతరం వాడ సభ్యులను ఒక్కొక్కరిని ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు. గోపాల్ రెడ్డి జైపాల్ రెడ్డి, ప్రతాపరెడ్డి, యూసుఫ్, రహీం, వార్డ్ సభ్యులు శమప్ప, లాల్ మహ్మద్, వడ్డె లలిత వడ్డే రమేష్, పి కమలమ్మ, ఆర్ జ్యోతి, సఫియా బేగం, బోయిని వెంకటయ్య, గ్రామ పెద్దలువిజయ్ కుమార్ షావుకారి నరసింహులు, మైపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి నర్సిరెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
4
మంగళవారం
23 డిసెంబర్ 2025

# విద్యాభివృద్ధికి కృషి చేస్తా :మాజీ ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 22) : విద్యాభివృద్ధికి కృషి చేస్తానని మాజీ ఎంపీపీ విజయలక్ష్మిరమణారెడ్డి అన్నారు. మండల పరిధిలోని అల్లవాడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు స్వంత నిధులు రూ.3లక్షలతో ప్రీకాస్ట్, రూ.50వేలతో మెయిన్ గేట్ వేయించి సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ....విద్యాభివృద్ధికి ప్రభుత్వ సహకారంతో దాతాల సహకారం ఎంతో అవసరమన్నారు. విద్యకోసం తాను ఎల్లప్పుడు ముందుంటానని, పేద విద్యార్థుల చదువులకు తనవంతు సహాయసహకారాలు అందిస్తానని వెల్లడించారు. ఈకార్యక్రమంలో బీజేపీ యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి, సర్పంచ్ జుట్టు లావణ్యయాదయ్య, ఉపసర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిని చూసి అనురాధమ్మకు పట్టంగట్టిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

- కొల్కులపల్లి సర్పంచ్‌గా రెండో పర్యాయం గెలుపొంది ప్రమాణస్వీకారం చేసిన భట్టు అనురాధరెడ్డి
- సర్పంచ్ అనురాధరెడ్డి, పాలకవర్గసభ్యులను సత్కరించిన ఏఎంసి మాజీ చైర్మన్, విజయడైరీ చైర్మన్‌లు



సర్పంచ్‌గా అనురాధరెడ్డి చేపట్టిన అభివృద్ధిని వివరిస్తున్న ఏఎంసి మాజీ చైర్మన్



కొల్కులపల్లి నూతన పాలకవర్గాన్ని సత్కరిస్తున్న విజయడైరీ చైర్మన్, కాంగ్రెస్ నేతలు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 22): కొల్కులపల్లి గ్రామపంచాయతిలో గడిచిన 7యేండ్ల కాలంగా సర్పంచ్‌గా, సర్పంచ్ పదవి విరమణ అనంతరం భట్టు అనురాధకిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఈనెల 17న నిర్వహించిన ఎన్నికల్లో మరోమారు గ్రామ సర్పంచ్‌గా భట్టు అనురాధమ్మకు పట్టంగట్టిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డిలు అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో గ్రామాలు, తాండాలలో నెలకొన్న సమస్యలన్నింటికి పరిష్కారం లభించి అభివృద్ధి చెందుతాయని, కొల్కులపల్లిలో కాంగ్రెస్ బలపర్చిన భట్టు అనురాధకిషన్‌రెడ్డితో పాటు పాలకవర్గసభ్యుల విజయం ప్రజల విజయమని వారు పేర్కొన్నారు. మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామసర్పంచ్‌గా భట్టు అనురాధకిషన్‌రెడ్డి, ఉపసర్పంచ్‌గా రెడ్డమోని అలివేలురాజుతో పాటు వార్డుసభ్యులుగా గెలుపొందినవారి పదవీ ప్రమాణస్వీకారోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేకాధికారి, మండల తహసీల్దార్ వినయ్‌సాగర్ సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డి, ఉపసర్పంచ్, వార్డుసభ్యులతో పదవీ ప్రమాణస్వీకారం చేయించిన అనంతరం సర్పంచ్, పాలకవర్గసభ్యులను ఏఎంసి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డిలతో పాటు డిసిసి ఉపాధ్యక్షులు కొత్తకుర్వ శివకుమార్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏఎంసి మాజీ చైర్మన్, విజయడైరీ చైర్మన్‌లు మాట్లాడుతూ గత ప్రభుత్వహాయంలో కొల్కులపల్లి సర్పంచ్‌గా భట్టు అనురాధకిషన్‌రెడ్డి అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామంలో స్వార్ధచింతన లేకుండ సొంత నిధులతో పాటు ప్రభుత్వం ద్వారా, దాతలు, గ్రామస్థుల సహకారంతో కోట్ల రూపాయలతో వివిధ దేవాలయాల పునఃనిర్మాణం, ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పన, సౌకర్యాల పెంపుకు అహర్నిషలు కృషిచేసినట్లు తెలిపారు. అదేవిధంగా గ్రామస్థులెవరికి ఆపద వచ్చినా.. ఆనందమొచ్చినా అన్నింటిలోనూ తాము అండగా ఉన్నామని మనోధైర్యం కల్పించి నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు, అన్ని వార్డులలో సిసిరోడ్లు, అండర్‌డ్రైనేజీ నిర్మాణాలే కాకుండ ఆర్థిక తోడ్పాటునందించినందున్నే ఈ ఎన్నికల్లో ప్రజలంతా ఆమెపై ఎనలేని విశ్వాసంతో మరోమారు సర్పంచ్‌గా గెలిపించారని వివరించారు. రాబోవు ఐదేండ్ల కాలంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపి డాక్టర్ మల్లు రవి, కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో కొల్కులపల్లి గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శినవీన్, పదవీ ప్రమాణస్వీకారం చేసిన పంచాయతిపాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌గా మొదటి చేయూత

- ప్రమాణస్వీకారం రోజే ఇచ్చిన హామీ అమలు
- సర్పంచ్ వేణుగోపాల్‌కు అభినందనల వెల్లువ



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (డిసెంబరు 22): గ్రామ సర్పంచ్‌గా ప్రమాణస్వీకారం చేసిన మొదటిరోజే ఎన్నికల ప్రచారంలో ఇద్దరు పేదలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడు ఆ గ్రామ సర్పంచ్. కేశంపేట మండలంలోని సంగెం గ్రామ పంచాయితీ కార్యాలయంలో సోమవారం గ్రామ పంచాయితీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. ఇందులో బాగంగా గ్రామ సర్పంచ్ గా గ న్నోజు వేణుగోపాల్ చారి, డిప్యూటీ సర్పంచ్‌గా ఎండి షకీల్‌తో పాటు వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమం అనంతరం గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ తాను ఎన్నికల ప్రచారంలో ఉన్న సమయంలో గ్రామానికి చెందిన ఇరువురు పేదలైన పుట్టోని గూడెం లక్ష్మమ్మ, జోగన్నగూడెం నర్సింహులు తమకు పెన్షన్ రావడం లేదని, ఎలాగైన ఆదుకోవాలని వేడుకున్నారు. ఈ నేపథ్యంలో తాను సర్పంచ్‌గా గెలిచిన తరువాత మీకు ప్రభుత్వం ద్వారా పెన్షన్ అందేలా చూస్తానని అంతవరకు తానే సొంతంగా ఇద్దరికి ప్రతి నెల పెన్షన్‌ను అందిస్తానని మాట ఇచ్చారు. ఆనాడు ఇచ్చిన హామీ మేరకు సర్పంచ్‌గా గెలిచి ప్రమాణస్వీకారం చేసిన వెంటనే గుర్తు పెట్టుకుని మరీ వారిని పంచాయితీ కార్యాలయాలనికి పిలిపించి వార్డు సభ్యురాలి సమక్షంలో ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున ఇద్దరికి కలిపి నాలుగు వేల నగదును అందించాడు. ప్రభుత్వం ద్వారా పెన్షన్‌ను కలిపించేవరకు వారికి ప్రతి నెలా సొంతంగా పెన్షన్ అందిస్తానని మరోసారి భరోసా ఇచ్చాడు. సర్పంచ్‌గా బాధ్యతలు తీసుకున్న రోజునే ఇచ్చిన హామీని గుర్తుపెట్టుకుని మరీ దానిని నె రవేర్చిన సంగెం గ్రామ సర్పంచ్ వేణుగోపాల్ చారిని గ్రామస్థులతో పాటు పలువురు అభినందించారు.

# శివ మెడికల్ షాపు ప్రారంభం




మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 21)ః మణికొండ మున్సిపల్‌లోని పుప్పాలగూడాలోని నూతనంగా ఏర్పాటుచేసిన శివ మెడికల్ షాప్‌ను ముఖ్య అతిథిగా మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కస్తూరి నరేందర్ తదితర స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్, మాజీ వైస్ చైర్మన్, నరేందర్‌రెడ్డి, రామక్రిష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు జితేందర్, వర్కింగ్ ప్రసిడెంట్ కిరణ్, సినియర్ నాయకులు నరేష్, ముత్యాలు, మాజీ కో అప్షన్ సభ్యులు తాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతిలలో కొలువుదీరిన కొత్త సర్పంచ్‌లు

- నందిగామ మండలంలో అట్టహాసంగా జి.పి పాలకవర్గ ప్రదవీప్రమాణస్వీకారోత్సవాలు
- ముఖ్య అతిథిగా హాజరైన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 22): నందిగామ మండలంలోని 19 గ్రామపంచాయతిలలో సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డుసభ్యుల పదవీ ప్రమాణస్వీకారోత్సవం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా నందిగామ గ్రామపంచాయతిలో సర్పంచ్‌గా కొమ్ము కృష్ణ, ఉపసర్పంచ్ వెంకటేష్‌గౌడ్‌లు ప్రమాణ స్వీకారం చేశారు.అదేవిధంగా మండల పరిధిలోని అంతిరెడ్డిగూడ మంజుల యాదగిరి, నర్సప్పగూడ కోడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్, చేగూర్‌లో మంకాల శ్రీశైలం, బండోనిగూడ జెట్టా కుమార్, బుగ్గోనిగూడలో బుగ్గ సాలయ్య, మేకగూడలో రమావత్ మారు రాజు నాయక్, రంగాపూర్‌లో గోవు అంజమ్మ, సిడి తండాలో ముడావత్ గబ్రుచౌహన్, వెంకమ్మ గూడలో గొర్లపల్లి అశోక్, అప్పరెడ్డి గూడలో మల్లేష్, వీర్లపల్లిలో పాండు నాయక్, మొదల్లగూడలో అరుణ రాజు, మామిడిపల్లిలో హనుమంత్ రెడ్డి, ఈదులపల్లిలో సులోచన గణేష్, మోత్కులగూడలో లావణ్య రమేష్ , తాళ్ళగూడలో గోవింద్ గౌడ్, కన్హా శాంతి వనంలో ఏలేటి మధు సూదన్ రెడ్డి తదితరులు సర్పంచులు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులుగా పదవీ ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నంది గామ సర్పంచ్‌గా బాధ్య తలు చేపట్టిన కొమ్ము కృష్ణ, పాలక వర్గ సభ్యులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# స్థానిక ఎమ్మెల్యేకి వినతి పత్రం



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 21)ః మణికొండ మున్సిపల్ ని రెండు డివిజన్‌లుగా విభజించి జిహెచ్‌ఎమ్‌సి లో విలీనం చేయడం అందరికి తెలిసిన విషయమె. దినిలో మణికొండ డివిజన్, నెక్నాంపూర్ డివిజన్‌లుగా ఏర్పాటుచేయాలని నెక్నాంపూర్ డివిజన్ పేరు మార్చకుండా చూడాలని నేక్నాంపూర్ వాసులు ఎర్రోళ్ల వేణు కుమార్ స్థానికులతో కలిసి స్థాణిక ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ స్వామి, శంకర్‌సింగ్, శివకృష్ణ, ఆనంద్‌రావు, నియంత్, లక్ష్మి, సీమరాణి పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను పరిష్కరిస్తా : సర్పంచ్ కౌలంపేట భాగ్యశేఖర్‌గౌడ్






చేవెళ్ల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 22) : ఆలూర్ గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని నూతనంగా సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన కౌలంపేట భాగ్యశేఖర్‌గౌడ్ అన్నారు. ఎన్నికల్లో గ్రామస్తులకు ఇచ్చిన హామీ మేరకు బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే వృద్ధులు, వికలాంగులను ఉచితంగా ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఆటోను ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... గ్రామస్తులకు ఏ సమస్య ఉన్న పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నానని, గ్రామస్తులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాభివృద్ధికి పాటుపడుతానని చెప్పారు. గ్రామస్తులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారిగా పరిష్కరిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు రాంచెంద్రయ్య, ఆంజనేయులు, రాఘవేందర్, శ్రీశైలం, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# గ్రామాలకు యువ సర్పంచ్‌లే కథానాయకులు



- గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పని చేయాలి
- గ్రామ పంచాయతీలలో కొలువైన నూతన సర్పంచులు
- యాలాల మాజీ పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి



యాలాల మేజర్ న్యూస్ (డిసెంబర్ 22)ః గ్రామాలలో కొలువుదీరిన నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గం... మండలం పరిధిలోని లక్ష్మీనారాయణపూర్ సర్పంచ్ గుర్రాల నాగమణి, ప్రమాణస్వీకారంలో యాలాల మాజీ పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సి రెడ్డి,నూతనంగా గెలిచిన సర్పంచ్‌లు,వార్డు సభ్యులు గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.దౌలపూర్ విజయనిర్మల శ్రీనివాస్, తిమ్మాయిపల్లి,అమర్నాథ్ రెడ్డి బండమీదిపల్లి,సర్పంచ్ నరేష్ ఉప సర్పంచ్ బెస్త రాములు,అక్కంపల్లి సర్పంచ్ ర్యాలపేట లక్ష్మిరాములు, రవీందర్ రావు,చెన్నారం సోలిపురం నవీన రెడ్డి పవన్ కుమార్ రెడ్డి, జుంటుపల్లి శ్రీవాణి రమేష్ గౌడ్,అగ్గనూర్ మంజుల భీమప్ప,యాలాల్ శివయ్య దేవనూర్ సర్పంచ్ రేణుక దేవి కిషన్ రావు,కిరణ్ తదితర గ్రామాలలో సర్పంచ్లుల ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గంకు శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ సందర్భంగా పలు గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ పగ్గాలు సర్పంచ్ చేతుల్లోకి,కథన రంగంలో కథానాయకులు సర్పంచ్ అనేది పదవి కాదు,అది ఓ భాద్యత నాయకుడిగా కాకుండా సేవకుడిగా ప్రజలకు అందుబాటులో ఉండాలి.గ్రామంలో ఎంతో మంది ఉన్న సర్పంచ్ గా అవకాశం ఒక్కరికి మాత్రమే వస్తుంది,వచ్చిన అవకాశం మీరు గ్రామ ప్రజల కోసం పని చేయాలి.దేశానికి పల్లెటూర్లు పట్టుకొమ్మలు అంటారు,దీన్నిబట్టే చూస్తే గ్రామపాలన ఎంత ముఖ్యమైనదో మనం అర్థం చేసుకోవాలి,ఇలాంటి గ్రామాల్లో సుపరిపాలన అందించే భాద్యత గ్రామ ప్రథమ పౌరుడిగా మీపై ఉంది .ప్రజల ఆశయాలకు,ఆలోచనలకు అనుగుణంగా పని చేయాలి.నేటి నుండి గ్రామ ప్రజలందరూ మీ కుటుంబ సభ్యులే.గ్రామంలో ఎవ్వరికి ఏ ఆపద వచ్చిన,కష్టం వచ్చిన అందరికి మొదటగా గుర్తుకు వచ్చేది గ్రామ సర్పంచ్ గా మీరే.గ్రామ సర్పంచ్ గా మీ వీధులు,భాద్యతలు ప్రతి సర్పంచ్ తప్పకుండ తేలుసుకోవాలి.గత రెండు సంవత్సరాల నుండి గ్రామాలల్లో పాలకవర్గం లేక పాలనకుంటూ పడట్టం వాస్తవం.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్లు అదృష్టవంతులు.గత రెండేళ్లుగా నిలిచిపోయిన ఆర్థిక సంఘం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులు నిధుల విడుదల చేయబోతుంది.సర్పంచ్ అభ్యర్థిగా మీరు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ దశల వారిగా అమలు చేసేట్లు ప్రణాళికలు సిద్దం చేసుకోండి.గ్రామా అభివృద్ధికై ఓ సర్పంచ్ గా యువజన సంఘాలు,ఉద్యోగస్థులు,మేధవి వర్గంతో పాటు పలువురి సూచనలు తీసుకోవాలి.సర్పంచ్ గా మీ పనితనం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావడానికి పునాది కావాలి.ఈ కార్యక్రమంలో మాజీ సర్పచ్లు అధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొత్లాపూర్ సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన చంద్రకళ వెంకట్రాంరెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 22)ః తాండూరు మండల పరిధిలోని కొత్లాపూర్ సర్పంచ్ గా పట్లోళ్ల చంద్రకళ వెంకట్రాంరెడ్డి, సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారి ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు అనంతరం ఉప సర్పంచ్ వార్డు సభ్యుల తో ఒక్కొక్కరిని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో కొత్లాపూర్ సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ పట్లోళ్ళ చంద్రకళ వెంకట్ రాంరెడ్డి, వార్డు సభ్యులు ఎండీ. సలీం,ఎరుకల బాలమ్మ, పెద్దింటి మొగలప్ప, అవుసుల రాజేశ్వరి,రాజు, ఈశ్వరమ్మ, దస్తమ్మ, ఈరమ్మ, మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి సునీత,తెరాస మండల అధ్యక్షులు , సిరిగిరి పేట్ వీరేందర్ రెడ్డి ,సర్పంచ్ కుమారులు ప్రదీప్ రెడ్డి, సందీప్ రెడ్డి, జైదీప్ రెడ్డి, కండోళ్ళ రమేష్, కుర్వ సురేష్ కుమార్, కిష్టయ్య గౌడ్, రాజు గౌడ్ ,తిప్పన, అనంతప్ప యూసఫ్,సాయప్ప, వెంకట్ గౌడ్, గోపాల్, మహేష్ ,తుల్జరాం,ఎల్లప్ప, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## చెన్ గెస్ పూర్ గ్రామ సర్పంచ్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ

★ పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 22)ః తాండూరు మండల పరిధిలోని గ్రామంలో చెన్ గెస్ పూర్ సోమవారం అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం గ్రామ సర్పంచ్ ప్రవీణ్ గౌడ్ ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి పాండూరు ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామి వారి కృప తాండూరు నియోజకవర్గంలోని ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ ప్రశాంత్ గౌడ్,, అయ్యప్ప స్వామి భక్తులు వివిధ గ్రామాల ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఫిర్యాదుల వెల్లువ



మేడ్చల్ మేజర్ న్యూస్ (డిసెంబర్, 22)ః గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ సర్కిల్ పరిధిలో తొలిసారిగా ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుల వెల్లువెత్తింది. ఈ సందర్భంగా కిష్టాపూర్ డివిజన్‌కు సంబంధించిన పలు ప్రజా సమస్యలను మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు.పాత మున్సిపాలిటీ 16వ వార్డు పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ?రాఘువేంద్ర నగర్ కాలనీలను కలుపుతూ నిర్మించాల్సిన బ్రిడ్జ్ విషయంలో, గత ప్రభుత్వ కాలంలో మున్సిపల్ పాలకవర్గం తీర్మానం చేసిన టెండర్‌ను తిరిగి ఓపెన్ చేసి వెంటనే బ్రిడ్జ్ నిర్మాణ పనులు చేపట్టాలని జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి గారికి వినతిపత్రం సమర్పించారు.అదేవిధంగా ఎన్జీవోస్ కాలనీలోని రేషన్ షాప్ రోడ్డులో నూతన అండర్ డ్రైనేజ్ పనులు ఏర్పాటు చేయాలని కోరారు. మౌలిక సదుపాయాల లోపంతో కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నడికోపు నాగరాజు, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నవీన్ రెడ్డి, లాయక్ అలీ, కమ్మూరు, విట్టల్, రఘు, శ్రీనాథ్, బాలరాజ్, రాజ్ కుమార్, వరుణ్, కుమార్, పవర్ తదితరులు పాల్గొన్నారు. ప్రజావాణి వేదికగా సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.

# నవీన ఆదర్శలో గణిత దినోత్సవం




కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 22): కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి శ్రీనివాసరామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. అదే విధంగా పాఠశాలలో నిర్వహించిన గణిత మేళాలో విద్యార్థులు వివిధ రకాల చార్టులు, ప్రాజెక్టులు, వివిధ రకాల పరికరాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, రాములు, హకీమ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ విద్యార్థులకు శుభవార్త

- ఐఈఎల్‌టీఎస్ ఉచిత కోచింగ్‌కు దరఖాస్తు గడువు పొడిగింపు
- జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి టి.ఝాన్సీ రాణి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్, 22): అంతర్జాతీయ స్థాయి ఐఈఎల్‌టీఎస్?2026 పరీక్షకు సంబంధించి బీసీ స్టడీ సర్కిళ్లలో నిర్వహిస్తున్న ఉచిత కోచింగ్ కార్యక్రమానికి దరఖాస్తు గడువును పొడిగించినట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి టి. ఝాన్సీ రాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మునుపటివరకు 21?12?2025తో ముగియాల్సిన దరఖాస్తు గడువును, అభ్యర్థుల సౌలభ్యార్థం 11?01?2026 వరకు పొడిగించినట్లు ఆమె వివరించారు. ఈ ఉచిత కోచింగ్ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని బీసీ స్టడీ సర్కిళ్లలో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు.ఈ కోచింగ్ ద్వారా విదేశీ విద్యా అవకాశాలకు అవసరమైన ఐఈఎల్‌టీఎస్ పరీక్షలో భాషా నైపుణ్యాలు, పరీక్ష విధానం, సాధన పరీక్షలు వంటి అంశాలపై విద్యార్థులకు సమగ్ర శిక్షణ అందించబడుతుందని తెలిపారు. దీని వల్ల విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరచి అంతర్జాతీయ విద్యా అవకాశాలను అందిపుచ్చుకునే స్థాయికి చేరుకుంటారని స్పష్టం చేశారు. అందువల్ల మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన అర్హత గల బీసీ విద్యార్థులు, విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నిర్దేశిత గడువులోపు దరఖాస్తులు సమర్పించి ఐఈఎల్‌టీఎస్ ఉచిత కోచింగ్ పొందవలసిందిగా జిల్లా బీసీ అభివృద్ధి శాఖ విజ్ఞప్తి చేసింది.

# గ్రామాలలో కొలువుదీరిన కొత్త పాలకవర్గాలు

★ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం






నవాబ్ పేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 22)ః మండలంలోని 32 గ్రామపంచాయతీలో రెండు ఏళ్ల పాటు బోసిపోయిన గ్రామపంచాయతీలో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి. ఈ మేరకు ఈవేళ తాజాగా ఎన్నికైన సర్పంచు ఉపసర్పంచ్ వార్డు సభ్యులు స్పెషల్ ఆఫీసర్లు ప్రమాణస్వీకారం చేయించారు. పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తామని ప్రజలకు జవాబుదారీగా ఉంటామని వారు అంతా ప్రమాణం చేశారు. అంతకుముందు డబ్బులతో సౌండ్ బాక్స్ లతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులు పూలమాలలతో శాలువతో సత్కరించారు. దీంతో పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఎట్టికేకల పాలకవర్గాలు కొలువుదీరాయి. ఇకపై పల్లెల్లో అభివృద్ధి పనులు ఊపు అందుకో ఉన్నాయి.

# అధైర్య పడొద్దు..భవిష్యత్ మనదే

- గెలుపొందిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానం
- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి




ధారూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 22)ః గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు వార్డు మెంబర్లు ఎవరు అధైర్య పడొద్దని భవిష్యత్ మనదే అని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి అన్నారు.సోమవారం మండల పరిదిలోని మోమిన్ కుర్దు,రాజాపూర్,మైలారం,ధారూర్ స్టేషన్,ధారూర్,గట్టేపల్లి,రాంపూర్ గ్రామాలలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి దారూర్ మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి హాజరై నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపొందిన సర్పంచులు పాలకవర్గం ఎవరు అధైర్య పడకుండా ముందుకు సాగాలని ఉన్నారు.భవిష్యత్ మనదేనని అన్నారు.పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్,మాజీ వైస్ చైర్మన్ రాజుగుప్త మాజీ సర్పంచ్, వెంకట్రాంరెడ్డి,బీసీ సెల్ అధ్యక్షుడు యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆహార అలవాట్లపై అవగాహన పెంచుకోవాలి

షాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 22) విద్యార్థులు చదువుతోపాటు ఆహార అలవాట్లపై అవగాహన పెంచుకోవాలని ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని నాగరగూడలో అక్షర టాలెంట్ స్కూల్లో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు సొంతంగా ఇంటి వద్ద తమకు నచ్చిన ఆహార పదార్థాలను తయారు చేసుకుని స్కూల్లో ఏర్పాటుచేసిన స్టాళ్లలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ... పోషకాహారం పై అవగాహన కల్పించడానికి వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఫుడ్ ఫెస్టివల్ ఒక అద్భుతమైన వేదిక అని ఆయన తెలిపారు. విద్యార్థులకు జంక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలను ఏ ఆహారంలో ఏ విటమిన్ ఉంటాయో విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండ సరూప మహేందర్ గౌడ్, పాఠశాల కరస్పాండెంట్ రాజు గౌడ్ ఉపాధ్యా యులు విద్యార్థులు పాల్గొన్నారు.



# సమస్యలు తీరుస్తాం.. అభివృద్ధి చేసి తీరుతాం

▸▸ కొలువుదీరిన కొత్త పాలకవర్గాలు ▸▸ బాధ్యతలు చేపట్టిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ▸▸ నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని ధీమా








మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 22) : దాదాపు రెండు సంవత్సరాల తర్వాత గ్రామపంచాయతీల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి. మండలంలోని 23 గ్రామపంచాయతీలలో కొర్రవాని తండా గ్రామపంచాయతీ ఏకగ్రీవం కాగా, మిగిలిన 22 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. కొత్తగా ఎన్నికైనా సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లు సోమవారం ప్రమాణ స్వీకారం చేసీ బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని 23 గ్రామపంచాయతీల సర్పంచ్‌లు , ఉపసర్పంచ్‌లు, 216 వార్డు మెంబర్లు ఆయా గ్రామాలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు నూతనంగా ఎన్నికైన పాలకవర్గాలను ఘనంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్‌లు మాట్లాడుతూ.. గ్రామ సమస్యలను పరిష్కరిస్తామని, గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసి తీరుతామని స్పష్టం చేశారు.

ప్రమాణ స్వీకారం చేసిన వారిలో.. లకుమల ఉమా (ఆగపల్లి), ఆంబోత్ రాణి (ఆంబోత్ తండా), మానుపాటి శోభ (ఆరుట్ల), మంథని శివ యాదవ్ (అస్మత్‌పూర్), పాతులోత్ శ్రీనివాస్ (బండలేమూర్), జాటోత్ జయచందర్ (బోడకొండ), గునుకుల మహేశ్వరి (చీదేడ్), పగడాల విజయ (చెన్నారెడ్డి గూడ), వింజమూరి అలివేలు (చిత్తాపూర్), నేనావత్ శాంతి (దాద్‌పల్లి), మంచాల రవి(జాపాల), బాకారం శిల్ప రెడ్డి (ఖాగజ్‌ఘట్), ఆంబోత్ చంటి (కొర్రవాని తండా), అమ్మనబోల్ సంజీవ రెడ్డి (లింగంపల్లి), అంగోత్ రఘురాం (లోయపల్లి), మానస (మంచాల), బత్తుల శృతి (నోముల), మెగావత్ రాజ్యలక్ష్మి (పిసి తండా), నేనావత్ బాలకృష్ణ (రంగాపూర్), నేనావత్ తుకారం (సత్తి తండా), జోగు శంకరయ్య (తాళ్లపల్లి గూడ), జెనిగే హంసమ్మ (తిప్పాయి గూడ), సపావట్ జవహర్ లాల్ (ఎలమ్మ తండా) లతో పాటు ఆయా గ్రామాల ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్‌లను ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలశంకర్, తహసీల్దార్ ఎంవివి ప్రసాద్, ఎంపివో ఉమా, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు , మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సర్పంచ్‌లకు శుభాకాంక్షలు తెలపిన జంగారెడ్డి





కందుకూరు, మేజర్‌న్యూస్( డిసెంబర్ 22): గ్రామ పంచాయతీలలో నూతన పాలకవర్గం కొలువు దీరింది. సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచ్, పాలకవర్గానికి మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కందుకూరు సర్పంచ్ సరికొండ పాండు, సర స్వతిగూడ కంబాలపల్లి గిరిజవిష్ణువర్ధన్‌రెడ్డి, గుమ్మడవెల్లి పల్సమహేష్‌గౌడ్, కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అందరూ కలిస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**-మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి**





షాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 22)గ్రామస్తులు వార్డు సభ్యులు ఉపసర్పంచ్లు అందర్నీ కలుపుకొని గ్రామాభివృద్ధిలో ముందుకు సాగాలని మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి కొత్తగా ఎంపికై పదవి బాధ్యతలు స్వీకరించిన సర్పంచులకు సూచించారు.షాబాద్ మండలంలో బారాస మద్దతుతో గెలుపొందిన 22 గ్రామపంచాయతీలోని సర్పంచుల పదవి ప్రమాణ స్వీకార కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ లకు కొన్ని సూచనలు సలహాలు ఇచ్చారు.అందరూ కలిస్తేనే అభివృద్ధి అని లేదంటే ఇబ్బందికరంగా పాలన ఉంటుందని తెలిపారు.గ్రామాల అభివృద్ధికి తన శక్తి సామర్థ్యాలను కూడ పెట్టి నిధులు మంజూరు చేయించి అభివృద్ధిలో తనవంతు పాత్ర పోషిస్తానని హామీ ఇచ్చారు. గతంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలే ఇంతమంది గెలుపుకు కారణమని, ఇక ముమ్ముందు పూర్తిస్థాయిలో గెలుపుకు కారణమయ్యే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నర్సింగరావు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి అనే నేను..!

▸▸ ఆర్కపల్లిలో ఘనంగా గ్రామపంచాయతి నూతన పాలకవర్గ పదవీ ప్రమాణస్వీకారోత్సవం

▸▸ సర్పంచ్, పాలకవర్గసభ్యులకు మాజీ సర్పంచ్ ఏర్పుల, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులచే ఘనసత్కారం





మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 22): కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి అనే నేను అంటూ..మాడ్గుల మండలం ఆర్కపల్లి నూతన సర్పంచ్‌గా 1121 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి సోమవారం పదవీ ప్రమాణస్వీకారం చేశారు. ఈ మేరకు ఆర్కపల్లి గ్రామపంచాయతి కార్యాలయ ఆవరణలో పంచాయతి కార్యదర్శి భానుశ్రీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ తోలు రవీందర్, వార్డుసభ్యులతో కార్యదర్శి పదవీ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం నూతన సర్పంచ్ కల్లు భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డిని ఆర్కపల్లి మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, మాజీ వార్డుసభ్యులు సిరుసవాడ సతీష్‌ప్రజాపతి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏర్పుల బిక్కయ్య, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులు, పంచాయతి కార్మికులు పెద్ద సంఖ్యలో పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య మాట్లాడుతూ గతంలో తాను కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్‌గా ఉండగా రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే, పార్లమెంట్ సభ్యులుగా బిఆర్ఎస్ ఎంపి ఉండడంతో ఆర్కపల్లి అభివృద్ధికి నిధులు ఆశించినమేర సాధించలేకపోయినట్లు, ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం, కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు చెందిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపి డాక్టర్ మల్లు రవిల సహకారంతో గ్రామాభివృద్ధికి నిధులు మంజూరుచేయించి ప్రజల ప్రధాన సమస్యలన్నింటికి సర్పంచ్ భాగ్యలక్ష్మితిరుపతిరెడ్డి పరిష్కారం చూపనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేగాకుండ కల్లు భాగ్యలక్ష్మి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి పాటుపడతారని ఆమెకు 1121 ఓట్ల మెజార్టీనిచ్చిన ఆర్కపల్లి గ్రామస్థులందరి నమ్మకాన్ని ఆమె కాపాడుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోలు రవీందర్, వార్డుసభ్యులు బండ శ్రీశైలం, మురుపోజు లక్ష్మణాచారి, మొగిల్ల ప్రేమలతబిక్కయ్య, షేక్ జానీ, సీత రాధమ్మ ప్రశాంత్, సీత శివ, ఆదిమల్ల సుహాసిని శివ, యాచారపు అరవింద్‌గౌడ్, కనగంటి జంగమ్మలతో పాటు మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, తెలంగాణ కుమ్మరసంఘం రాష్ట్ర నాయకులు సిరుసవాడ చంద్రశేఖర్‌ప్రజాపతి, మహేశ్వరం రాఘవాచారి దంపతులు, మాజీ సర్పంచ్ ఏ.పి జంగయ్య, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులు, పంచాయతి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లేడు గ్రామ సర్పంచ్‌గా బెక్కేము మౌనిక శశిధర్ ప్రమాణ స్వీకారం



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డిశంబర్:22): సర్పంచ్ బేక్కెం మౌనిక శశిధర్ అను నేను గ్రామ ప్రజలకు ఎలాంటి పక్షపాత ము లేకుండా అందరికీ అందుబాటులో ఉండి సమన్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. నేను గ్రామ పెద్ద లు మరియు అన్ని వర్గాలవారు ఎంతో కష్టపడి నన్ను ఆదరించి గెలిపించిన ప్రతిఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సహకారంతో గ్రామానికి సేవ చేస్తానని అమే హామీ ఇచ్చారు. వార్డు సభ్యులు మాకు బాగా సహకరిస్తారని అమే తెలిపారు. ఈ కార్యక్రమములో మశుల శత్యయ్యా, ఏల్లేశ్వర, కే. వెంకటేశ్, కే. యాదయ్య, ఏ. బాలయ్య, చించేతి కిష్టయ్య, ప్రభు లు అన్ని వర్గాల ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన రోజే పనులు ప్రారంభం

కందుకూరు, మేజర్‌న్యూస్(డిసెంబర్ 22):గత రెండు సంవత్సరాలు గ్రామాలలో సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు నూతన పాలకవర్గం రావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం మండలంలోని దెబ్బడగూడలో నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం చేసిన అనంతరం 6 వ వార్డులో వార్డు సభ్యులు అంజనేయులు తన సొంత డబ్బులతో బోర్ వేయించారు. దీనికి మాజీ సర్పంచ్ ఏనుగు శ్రావణి జంగారెడ్డి అభినందించారు. కార్య క్రమంలో పాల్గొన్న సర్పంచ్ మల్లేపల్లి బాల్‌రాజ్,నాగిళ్ల రవి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపా ,ధ్యక్షులు సయ్యద్ అజీజ్, రాయిచెట్టు అరుణ, ద్యారంగుల భాస్కర్‌లకు ధన్యవాదాలు తెలిపారు.



# గ్రామాల్లో కొలువుదీరిన నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం




కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 22): గ్రామ పంచాయతీ పాలన బాధ్యతల నుంచి స్పెషల్ ఆఫీసర్లు తప్పుకున్నారు. ఈ స్థానంలో స్థానిక సంస్థల్లో ఇటీవల విజయం సాధించిన పంచాయితీ పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టాయి. సోమవారం కుల్కచర్ల మండలంలోని 33 పంచాయతీల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి. 2024 జనవరి 30వ తేదీన నాటి పంచాయతీ పాలకవర్గాల గడువు ముగియడంతో ఆ స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ల బాధ్యతను అప్పగించింది. దీంతో 2 ఫిబ్రవరి 2024న గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లుగా ఆయా శాఖలకు చెందిన గెజిటెడ్ ఆఫీసర్లు బాధ్యతలు చేపట్టారు. దాదాపు రెండేళ్ల పాటు పంచాయతీల్లో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగింది. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల అనంతరం ఎట్టకేలకు సోమవారం నూతనంగా ఎన్నికైన పాలకవర్గాలు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయాలను సంబంధిత పంచాయతీ కార్యదర్శులు సర్వాంగ సుందరంగా







తీర్చిదిద్దారు. తమ అనుచర గణం, నాయకుల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు.

# నూతన కీసర అంబేద్కర్ సంఘం ఎన్నిక

★ మండల అధ్యక్షులుగా కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శి గా మంచాల సంజీవ



కీసర,మేజర్ న్యూస్ (డిసెంబర్ 22): కీసర మండల అంబెద్కర్ సంఘం నూతన కమిటీ కొలువైంది. కీసర మలన్న ఆలయం వద్ద అంబెద్కర్ సంఘం సీనియర్ నాయకులు అధ్యక్షన మండల అంబేద్కర్ సమావేశం జరిగింది. మండల అంబేద్కర్ సంఘం నూతన కమిటీ ఏర్పాటు చేయాలని సభ్యుల తీర్మానం చేయగా మండల అధ్యక్షులుగా కర్రె గణేష్ (కీసర), ప్రధాన కార్యదర్శిగా మంచాల సంజీవ (నర్సంపల్లి) లను ఎన్నుకున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని భారత రాజ్యాంగ నిర్మాత బాబసాహెబ్ డా.అంబెద్కర్ ఆశయాలను అనుగుణంగా మండల కమిటీ పనిచేస్తుందని తెలియజేశారు. తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడుగా బాధ్యతలను మండల అంబెద్కర్ సంఘం నేతలు నూతన అధ్యక్షుడు కర్రె గణేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. కమిటీ సమావేశం అనంతరం సభ్యులు కీసర అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి జై భీం నినాదాలు చేశారు.



నూతన కమిటీ మండల అధ్యక్షుడు: కర్రె గణేష్, ప్రధాన కార్యదర్శి :మంచాల సంజీవ, ఉపాధ్యక్షులుగా: పులిపాక తిరుపతి,బత్తుల ఆంజనేయులు, బొల్లి మహేష్, కోశాధికారిగా :రొండ్ల మహేష్, సంయుక్త కార్యదర్శిలుగా:సుమన్ బన్నీతాళ్ళ కిరణ్,కుర్రి పరమేష్ గంగి ఆంజనేయులు, మంచాల మహేష్, ముఖ్య సలహాదారులు మంగళపురి వెంకటేష్, రాగుల రమేష్ ముదిరాజ్, చినింగని ఆనంద్, రావురొండ్ల కృష్ణ,మంచాల రాజలింగం, కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం సీనియర్ నేతలు, వివిధ గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## క్యాద్గిరా గ్రామ సర్పంచ్‌గా పి. జైపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ కాసిం పాషా ప్రమాణస్వీకారం





బషీరాబాద్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 22): బషీరాబాద్ మండలం పరిధిలోని క్యాద్గిరా గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం కొలువదిరింది. ఈ సందర్భంలో సర్పంచ్ గా జైపాల్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయగా ఉప సర్పంచ్ ఖాసిం పాషా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదంతో గ్రామ అభివృద్ధికి ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి చేసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. తమ కష్ట సమయంలో ప్రజలు అండగా ఉన్న వాళ్లకు ఐదు ఏళ్లలో ఎప్పుడు కూడా మరువమని వారు అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాల్లో అర్హులైన వాళ్లకు తప్పకుండా అందే విధంగా తమ ముందు ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కాసిం పాషా, మండల ప్రత్యేక అధికారి విజయ కుమారి కార్యదర్శి ప్రకాష్, వార్డు సభ్యులు మాణిక్ రెడ్డి బోయిన సునీత గ్రామ పెద్దలు ఎండి మస్తాన్, నవాజ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బంటు సాయప్ప, బంటు నరసప్ప, యువ నాయకులు రవి ప్రభాకర్ రెడ్డి,ప్రవీణ్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి హాజరైన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి



దోమ,మేజర్ న్యూస్ (డిసెంబర్ 21): దోమ మండలపరిధిలో ని గొడుగోని పల్లి గ్రామ నూతన సర్పంచ్ గుజ్జ దశరథ్ రెడ్డి ,ఉపసర్పంచ్ భీమయ్య వార్డు సభ్యుల యొక్క ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గంకు ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి,ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శాంతు కుమార్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండలంను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం

తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



బషీరాబాద్ మేజర్ న్యూస డిసెంబర్ 22):బషీరాబాద్ సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ కి ఏర్పాటు చేసిన సన్మాన సభలో పాల్గొని, గ్రామ పంచాయతీ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపిన శుభాకాంక్షలు తెలిపిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,అనంతరం ఖాసీంపూర్ గ్రామ సర్పంచ్ హరిత రాఘవేందర్ కి ఏర్పాటు చేసిన సన్మాన సభలో పాల్గొని, గ్రామ పంచాయతీ పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామాలలో వైభవంగా నూతన సర్పంచ్‌ల ప్రమాణ స్వీకారం

★ పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, అధికారులు




పూడూర్ మేజర్ న్యూస్, (డిసెంబర్ 22): పూడూర్ మండల పరిధిలోని చెన్గోమల్,రాకంచర్ల, మన్నెగూడ,రేగడి మామిడి పల్లి,మిర్జాపూర్ తదితర గ్రామాలను సర్పంచులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. వీరితోపాటు ఉప సర్పంచ్లు, వార్డ్ నెంబర్లు ప్రమాణస్వీకారం చేశారు.ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ..ప్రజల ఆశీర్వాదంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన పాలక వర్గానికి గ్రామ ప్రజలు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ కొందరు సర్పంచులు ఆదర్శంగా తెలుస్తున్నారు.ఎన్నికల సమయంలో చెన్గోముల్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో ఫార్మేషన్ రోడ్డుకు శంకుస్థాపన చేయడం జరిగింది.రేగడి మామిడిపల్లి నూతన సర్పంచ్ భూపతి రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మట్టి రోడ్డు పనులు చేపట్టారు.అభివృద్ధిలో గ్రామాలు ముందుకు వెళ్తున్నాయని పలువురు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్లు వార్డ్ నెంబర్లు యువజన సంఘాల సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి



బొంరాస్ పేట్ దుద్యాల్ మేజర్ న్యూస్ (సోమవారం22) శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని మండల కేంద్రంలోని రెయిన్ బో పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి. రాఘవేందర్ యాదవ్,ఉపాధ్యాయులు మాట్లాడుతూ, గణితం నాగరికతకు అద్దం లాంటిదని, మానవళి పెరుగుదలలో దాని ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించారు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిన గొప్ప గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు గణిత శాస్త్రమునకు సంబంధించిన క్విజ్ పోటీ నిర్వహించారు. అనంతరం గణిత ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హైమాద్,అన్వర్,జనార్ధన్, పార్వతి,కవిత, స్వరూప,సన, అపర్ణ,నవనీత,శ్రీలత,సాగరిక, తదితరులు పాల్గొన్నారు.



ఇటు ప్రమాణస్వీకారం అటు...

# అభివృద్ధి పనులకు భూమి పూజ

కుల్కచర్ల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 22): గ్రామాభివృద్ధే తన లక్ష్యమని సర్పంచ్ బక్కని వెంకటయ్య అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని పీరంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించిన బక్కని వెంకటయ్య సోమవారం ప్రమాణస్వీకారం చేసిన వెంటనే అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రైతులు , ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అధికారికంగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎమ్మెల్యే నిధుల ద్వారా రూ. 1,75,000 మదలకుంట చెరువు నుండి పిన్ చెరువు దర్గా వరకు మట్టి రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శాంత మొగులయ్య, సీనియర్ నాయకులు జి.రమేష్, మురళీకృష్ణ, నక్క నరసింహులు, అనంతయ్య, కల్లెపల్లి శ్రీనివాస్, మక్బూల్, ఫీల్డ్ అసిస్టెంట్ జంబు వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి అన్నపూర్ణ, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్ అనేది పదవి కాదు..బాధ్యత..

▶▶ ప్రజల ఆశయాలకు, ఆలోచనలకు అనుగుణంగా పని చేయాలి ▶▶ నూతన సర్పంచులకు సూచనలు ▶▶ తాండూరు ఎమ్మెల్యే బుయ్యానిమనోహర్ రెడ్డి





తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 22): నూతనంగా సర్పంచులుగా ఎన్నుకున్నబడిన సర్పంచులకు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం సోమవారం ఆయా గ్రామపంచాయతీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. తాండూరు మండల పరిధిలోని గౌతాపూర్ గ్రామ సర్పంచ్ జనే సుజన మహేష్ కరన్ కోట్ గ్రామ సర్పంచు. రాజ్ కుమార్ తో పాటు ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలను స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ తాండూర్ మండలం కరణ్ కోట్ గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్, ఉప సర్పంచ్ బసప్ప మరియు గౌతపూర్ సర్పంచ్ సుజన మహేష్ ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గంకు శుభాకాంక్షలు తెలిపారు నేటి నుండి గ్రామ పంచాయతీ పగ్గాలు సర్పంచ్ చేతుల్లోకి, కథన రంగంలో కథానాయకులు మీరే.సర్పంచ్ అనేది పదవి కాదు, భాద్యతనాయకుడిగా కాకుండా సేవకుడిగా ప్రజలకు అందుబాటులో ఉండాలఅన్నారుగ్రామంలో ఎంతో మంది ఉన్న సర్పంచ్ గా అవకాశం ఒక్కరికి మాత్రమే వస్తుంది. వచ్చిన అవకాశం మీరు గ్రామ ప్రజల కోసం పని చేయాలి.దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు అంటారు. దీన్నిబట్టే చూస్తే గ్రామపాలన ఎంత ముఖ్యమైనదో మనం అర్థం చేసుకోవాల నారు గ్రామాల్లో సుపరిపాలన అందించే భాద్యత గ్రామ ప్రథమ పౌరుడిగా మీపై ఉంది.ప్రజల ఆశయాలకు, ఆలోచనలకు అనుగుణంగా పని చేయాల సూచించారు గ్రామ ప్రజలందరూ మీ కుటుంబ సభ్యులే.గ్రామంలో ఎవ్వరికి ఏ ఆపద వచ్చిన, కష్టం వచ్చిన అందరికి మొదటగా గుర్తుకు వచ్చేది గ్రామ సర్పంచ్ గా మీరే బాధ్యత వహించాలన్నారుగత ప్రభుత్వంలో సర్పంచ్లు చేసిన పనులకు బిల్లులు రాలేదు.గత రెండు సంవత్సరాల నుండి గ్రామాలల్లో పాలకవర్గం లేక పాలనకుంటూ పడట్టం వాస్తవం.ప్రజా ప్రభుత్వంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్లు అదృష్టవంతులుగత రెండేళ్లుగా నిలిచిపోయిన ఆర్థిక సంఘం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం భారీ మొత్తంలో నిధులు విడుదల విడుదల చేయనున్నట్లు తెలిపారు సర్పంచ్ అభ్యర్థిగా మీరు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ దశల వారిగా అమలు చేసేట్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోండిగ్రామా అభివృద్ధికై మీరు సర్పంచ్ గా యువజన సంఘాలు, ఉద్యోగస్థులు, మేధవి వర్గంతో పాటు పలువురి సూచనలు తీసుకోవాలని తెలిపారుసర్పంచ్ గా మీ పనితనం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావడానికి పునాది కావ అన్నారు ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్, డీసీసీ అధ్యక్షుడు ధారసింగ్,మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షుడు నాగప్ప, నర్సిరెడ్డి, ఉత్తమ్ చంద్ , తాండూరు ఎంపీడీవో, గౌతపూర్ కాంగ్రెస్ నాయకులు పటేల్ రాంరెడ్డి, సాయి రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, రాసనం మల్ రెడ్డి, రాసునం మహేందర్ రెడ్డి, రాసనం పురుషోత్తం రెడ్డి, రాస్ననీవెంకటరెడ్డి, జన్య శ్రీనివాసు జన్య దస్తప్ప జెన్నే మల్లప్ప, జన్య వెంకటేష్, చరణ్ బసప్ప, పురుషోత్తం రెడ్డి, అనిల్ కుమార్, సుధాకర్, ఉప సర్పంచ్ తుపాకుల బసప్ప, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీ పరిధిలో 8 కిలో మీటర్ల వరకు హెచ్ఆర్ఏ ఇవ్వాలి

జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డికి వినతి పత్రం సమర్పించిన పీఆర్టీయు, టీజీవో నేతలు



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 22) : విస్తరించిన జీహెచ్ఎంసీ పరిధిలోని 8 కిలో మీటర్ల వరకు 24 శాతం హెచ్ఆర్ఏ ఇవ్వాలని పీఆర్టీయు, టీజీవో నేతలు జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డికి వినతి పత్రం సమర్పించారు. వినతి చేసిన వారిలో టీజీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామారావు,పీఆర్టీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సామల మహేందర్రెడ్డి, కొనగారి కృష్ణారెడ్డి, నాల్గోతరగతి ఉద్యోగుల సంఘం ప్రెసిడెంట్ సుధాకర్, నాయకులు రాఘవేందర్, శాంతిశ్రీ, సైదమ్మ, రాకేష్, నాగేశ్వరరావు, మసూద్ అలీ, జగన్మోహన్ గుప్తా, తదితరులున్నారు.

## జీవాలకు నట్టల నివారణ మందు వేయించాలి



కొడంగల్, మేజర్ న్యూస్ (డిసెంబరు 22): గొర్రెలు, మేకల పెంపకందారులు జీవాలకు నట్టల నివారణ మందును తప్పనిసరిగా వేయించాలని కొడంగల్ పశువైద్య శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ నోహ అన్నారు. సోమవారం కొడంగల్లో 567 గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందును వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నోహ మాట్లాడుతూ జీవాలకు వ్యాధి సోకిన తర్వాత కాకుండా ముందే పశువైద్యాధికారుల సలహాలు, సూచనలు పాటించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది శేఖరయ్య, జహీర్, రైతులు బాలక్రిష్ణ, నర్సిములు, రాజశేఖర్, బుగ్గప్ప, మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి



రంగారెడ్డి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 22) : ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు. మొత్తం 29 ఫిర్యాదులు రాగా అందులో ఆరు ఫిర్యాదులు రెవెన్యూ, ఇతర శాకలకు చెందినవి 23 ఉన్నాయి. ఈ కార్యక్రమంలో డీఆర్వో సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నర్సాయపల్లి సమగ్రాభివృద్ధే పంచాయతి పాలకవర్గ లక్ష్యం

▶▶ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషిచేస్తాం ▶▶ ఎమ్మెల్యే కసిరెడ్డి ఎంపి మల్లు రవిల సహకారంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం ▶▶ పదవీప్రమాణస్వీకారోత్సవ అనంతరం నర్సాయపల్లి నూతన సర్పంచ్ కొత్త జ్యోతిపాండుగౌడ్





మాడ్గుల, మేజర్న్యూస్ (డిసెంబర్ 22): నర్సాయపల్లి గ్రామ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పంచాయతి పాలకవర్గం సమిష్టితో ముందుకు సాగుతుందని మాడ్గుల మండలం నర్సాయపల్లి నూతన సర్పంచ్ కొత్త జ్యోతిపాండుగౌడ్ అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరి అందేలా కృషిచేయడమే కాకుండ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిల సహకారంతో నర్సాయపల్లి సమగ్రాభివృద్ధికి పాటుపడతామని వివరించారు. ఈమేరకు స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సర్పంచ్గా కొత్త జ్యోతిపాండుగౌడ్, ఉపసర్పంచ్గా రెడ్డిరెడ్డి భాగ్యమ్మ, వార్డుసభ్యులు తోలు జంగయ్య, దర్శనం రాములు, దర్శనం సైదమ్మ, బొజ్జ రాజవర్ధన్రెడ్డి, బైకని యశోద, కడారి రమేష్యాదవ్, కడారి రాములమ్మ లతో ప్రత్యేక అధికారి పృధ్వీరాజ్, కార్యదర్శి అబ్దుల్ బారిలు పదవీ ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం సర్పంచ్ కొత్త జ్యోతిపాండుగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి సారథ్యం లోని కాంగ్రెస్ ప్రజాపాలన కొనసాగుతున్నదని, గ్రామాలు, తాండాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్నందున నర్సాయపల్లిని సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దేందుకు పంచాయతి పాలకవర్గమంతా సమిష్టిగా ప్రజల భాగస్వామ్యంతో కృషిచేస్తుందని తెలిపారు. తమపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలందరికి, కృషిచేసిన నాయకులు, కార్యకర్తలందరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కొత్త సర్పంచ్‌లు వచ్చేశారు ..

## - ఊరూర పండుగల ప్రమాన స్వీకారాలు
## - నూతన పంచాయతీలకు భవన సమస్యలు







పెద్దేముల్,మేజర్ న్యూస్ (డిసెండర్ 22)ః కొత్త సర్పంచ్‌లు కొలువుదీరారు. సోమవారం అను నేను శాసనం ద్వార ఏర్పాటు చేయబడిన భారత రాజ్యాంగం పట్ల నిజమైన నమ్మకం కలిగి ఉండి.... స్వీకరించబోతున్న విధిని నమ్మకంగా నిర్వహించేదని భగవంతుని సాక్షిగ ప్రమాణం చేయనున్నట్లు కొత్త సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఆయా గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు , పంచాయతి కార్యదర్శులు ఉదయం 11గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు పదవి స్వీకార ప్రతిజ్ఞ చేశారు.

పెద్దేముల్ గ్రామ పంచాయతీల్లో గ్రామ సర్పంచ్- దాసరి నర్సిములు, తట్టెపల్లిలో- నారాయణగౌడ్, గాజీపూర్‌లో- హేమలత, మారేపల్లి- కవిత, తింసాన్‌పల్లి- గుడిసే చంద్రకళ, జనగాం -సంజమేళ్ల హరుణ, మదనంతపూర్ - ప్రియాంగక రాథోడ్ , మన్‌సాన్‌పల్లి - గోపినాయక్ ,బుద్దారం - బుడిగ జంగం లక్ష్మప్ప , జైరాంతండా (ఇందూరు) -సురేష్ నాయక్, ఇందూరు- వెంకట్, బండమీదిపల్లి - మాణేప్ప , మంబాపూర్- యాలటి భార్గవి, బండపలి ్ల- నార్‌వార్ ప్రమీల ,కందనెల్లితండా- ఆనంద్‌నాయక్, గోట్లపల్లి- మమ్మద్ సలామ్ , హన్మాపూర్- రాములు , గిర్మాపూర్ - శివరాం, ఎర్రగోడుతండ-కాంత

బాయి, రుద్రారం - ఉప్పరి పద్మమ్మ, సిద్దన్నమడుగుతండా - విజయ్ , పాషాపూర్ - కవిత బాయి భరత్ , అడ్కిచెర్ల - యశోద , ఊరేంటితండా -సువర్ణ ధన్‌సింగ్ , మారేపల్లితండా - హేమిబాయి , చైతన్యనగర్ - గౌరమ్మ, దుగ్గాపూర్ - మంగమ్మ , కందనెల్లి - యాదమ్మ , ఖాణాపూర్ - సాయమ్మ , రుక్మాపూర్ - బాలు , రెగోండి - ఆశోక్‌కుమార్, కొండాపూర్ - హసినభేగం, నాగులపల్లి - నాగిరెడ్డి, గోపాల్‌పూర్ - మంజుల బిచ్చన్నతో పాటు పలు గ్రామాలల్లో నైతన సర్పంచ్, వార్డు సభ్యులు ప్రమానస్వీకారం చేశారు.

పండుగల గ్రామాలు ...

మండలంలోని పలు గ్రామ పంచాయతీలు పండగ వాతావరణ తలపించాయి.కొత్త సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను గ్రామ ప్రజలు ఘనంగా సన్మానం చేశారు.

# రెండేళ్ల తర్వాత కొలువుదిరిన కొత్త పాలకవర్గాలు - ముగిసిన స్పెషల్ ఆఫీసర్ల పాలన





బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 22)ః మండల పరిధిలోని పలు గ్రామాలలో ప్రజాస్వామ్య పాలనకు పండుగ వేలయ్యింది. గత రెండేళ్లుగా ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న పల్లెల్లో నేడు కొత్త పాలకవర్గాలు కొలువుదీరనాయి. మండల వ్యాప్తంగా ఉన్న 28 గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, 272 వార్డు మెంబర్లుకు ఆయా గ్రామపంచాయతీ సెక్రటరీ తో కలిసి ప్రత్యేక అధికారులు ప్రమాణ స్వీకారోత్సవం చేయించారు. ముందుగా సర్పంచులకు ప్రమాణ స్వీకారోత్సవం చేయించి అనంతరం ఉపసర్పంచులు వాడు మెంబర్లకు ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం బొంరాస్ పేట్, మెట్లకుంట, మాంతిపూర్, దుప్ చర్ల, తుంకిమెట్ల, కొత్తూరు, చౌదర్పల్లి, నాందాపూర్, ఏర్పుల, తదితర గ్రామాలు సర్పంచ్ అభ్యర్థుల ఇంటి నుండి భారీగా డప్పు వాయిద్యాలతో గ్రామపంచాయతీకి ఊరేగింపుగా బయలుదేరి ప్రమాణ స్వీకారోత్సవం చేశారు. ముఖ్యంగా బొంరాస్ పేట్ సర్పంచ్ కొవ్వూరి వీరేశం, నూతన సర్పంచి బాధ్యతలు చేపట్టనున్న సందర్భంగా ఉత్సాహంగా వినూతనంగా ప్రత్యేక ఆకర్షణగా , ఒగ్గు కళాకారులు ప్రత్యేక వేషధారణ ధరించి, ఒగ్గుడోలు వాయిద్యాలతో మోగిస్తూ పలు విన్యాసాలతో బాణాసంచ, టపాసుల మోతలతో గ్రామపంచాయతీకి చేరుకొని ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం పోటాపోటీగా కులాలకు అతీతంగా సన్మానాలు చేశారు. అనంతరం గ్రామంలోని వీదుల గుండా ఒగ్గు కళాకారులు పలు రకాల విన్యాసాలు చేస్తూ ఊరేగింపు గా బయలుదేరి సంబరాలు చేసుకున్నారు, మెట్లకుంట, దుప్ చర్ల, మాంతిపూర్, గ్రామాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డప్పు వాయిద్యాల, బాణాసంచ, టపాకుల మోతలతో గ్రామంలోని వీధుల గుండా ఊరేగింపుగా భారీ సంద్రోహంతో వెళ్లి ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో





సర్పంచి అభ్యర్థి కోవూరు వీరేశం, భోగవాని ఉమాదేవి నరసింహులు నాయుడు, పట్లోళ్ల మల్లారెడ్డి, తిరుపతి విజయలక్ష్మి గోపాల్, దువా ఆనందు, రామకృష్ణ, ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గండీడ్ నరసింహులు గౌడ్, అడ్వకేట్ సంతోష్ కుమార్, ఉప సర్పంచ్ రత్నం, మాజీ పి ఎస్ ఎస్ చైర్మన్ జయ కృష్ణ, రామ్ గోపాల్ రెడ్డి, జి శ్యామల యాదవ్, షావుకారి చిన్న సత్తయ్య, బాబు మియ్య, హాజీ బాబా, దోమ వెంకటయ్య, ఈ మల్లేశం, పి. బాల్ రాజు, తదితరు నాయకులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలకు పర్సనల్ ఇన్‌చార్జిల నియామకం : ప్రారంభమైన అధికారుల పాలన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 22)ః ప్రభుత్వ ఉత్తర్వుల నేపథ్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్‌లు), జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల పాలకవర్గాలను రద్దు చేస్తూ మేడ్చల్ జిల్లాలోని 4 ఎఫ్ఎస్‌సీఎస్‌లు, 5 పీఏసీఎస్‌లకు పర్సనల్ ఇన్‌చార్జిలను నియమిస్తూ జిల్లా సహకార అధికారి (డీసీఓ) వెంకట్ రెడ్డి శనివారం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు జిల్లాలో సహకార సంఘాల నిర్వహణ బాధ్యతలను అధికారులకే అప్పగించారు.పూడూరు ఎఫ్ఎస్‌సీఎస్‌కు పర్సనల్ ఇన్‌చార్జిగా అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆర్ఎంవీ ఆనంద్ రావును, అల్వాల్ ఎఫ్ఎస్‌సీఎస్‌కు అసిస్టెంట్ రిజిస్ట్రార్ లక్ష్మిని నియమించారు. అలాగే ఘట్‌కేసర్ ఎఫ్ఎస్‌సీఎస్‌కు అసిస్టెంట్ రిజిస్ట్రార్ దుర్గను, శామీర్పేట ఎఫ్ఎస్‌సీఎస్‌కు సీనియర్ ఇన్‌స్పెక్టర్ సిద్ధిరామేశ్వర్‌ను పర్సనల్ ఇన్‌చార్జిలుగా నియమించారు. అదేవిధంగా మేడ్చల్ పీఏసీఎస్‌కు అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎ. రమేష్ బాబును, కీసర పీఏసీఎస్‌కు అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఈశ్వరయ్యను పర్సనల్ ఇన్‌చార్జిలుగా నియమించారు. దూలపల్లి పీఏసీఎస్‌కు సీనియర్ ఇన్‌స్పెక్టర్ రదియోద్దీన్‌ను, డబీల్పూర్ పీఏసీఎస్‌కు సీనియర్ ఇన్‌స్పెక్టర్ సుబాష్‌ను, భౌరంపేట పీఏసీఎస్‌కు సీనియర్ ఇన్‌స్పెక్టర్ ముదస్సీర్ హస్మీని పర్సనల్ ఇన్‌చార్జిలుగా బాధ్యతలు అప్పగించారు. సుదీర్ఘకాలంగా కొనసాగిన రైతు సహకార సంఘాల్లో ప్రజాప్రతినిధుల పాలనకు ఈ నిర్ణయంతో తెరపడింది. ప్రభుత్వం పాలకవర్గాలను రద్దు చేయడంతో ఇకపై సహకార సంఘాల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగనుంది. మేడ్చల్ నియోజకవర్గంలోని మేడ్చల్, డబీల్పూర్, పూడూరు, శామీర్పేట, కీసర, ఘట్‌కేసర్ ప్రాంతాల్లో ఉన్న రైతు సహకార సంఘాలు ఇకపై ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో పనిచేయనున్నాయి. రైతుల అవసరాలు, లావాదేవీలు, పరిపాలనా అంశాలు అధికారుల పర్యవేక్షణలోనే కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు.

# విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకే మ్యాథ్స్ పోటీలు




కీసర,మేజర్ న్యూస్,(డిసెంబర్ 22) ః నాగారం సెరినిటీ పాఠశాల లో మ్యాథ్స్ చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. సోమవారం జరిగిన కార్యక్రమం ఉద్దేశించి సెరినిటి మోడల్ హైస్కూల్ పాఠశాల కరస్పాండెంట్ నోముల జంగిరెడ్డి మాట్లాడుతూ... మ్యాథ్స్ చాంపియన్‌ఇలాంటి పోటీలు విద్యార్థులలో అంతర్గతంగా నిమిడికృతమై ఉన్నటువంటి జ్ఞానాన్ని వెలికితీసి వారిలో నూతన ఉత్తేజం కలుగజేస్తాయన్నారు. కార్యక్రమం నిర్వాహకులు ఉపేంద్ర రెడ్డి మాట్లాడుతూ.. ఐపిల్ క్రికెట్ మాదిరిగా విద్యార్థులను 10జట్లుగా (మ్యాథ్స్ స్నైపర్స్, మ్యాథ్స్ పైరేట్స్, మ్యాథ్స్ వారియర్స్, మ్యాథ్స్ డిఫెండర్స్, మ్యాథ్స్ మేట్స్, మ్యాథ్స్ టైటాన్స్, యూనిక్ మ్యాథర్స్, మ్యాథ్స్ చాలెంజర్స్, మ్యాథ్స్ సూపర్ కింగ్స్, మ్యాథ్స్ మెజీషియన్స్) విభజించి,12/7/25 నుండి రోజుకు మూడు పోటీలు గా డిసెంబర్ 20 వతేది వరకు జరిగాయని తెలియజేశారు. ఈ మ్యాథ్స్ పోటీలు ఉత్సాహంగా, హోరాహోరీగా జరిగాయన్నారు. ఫైనల్ మ్యాచ్లో మ్యాథ్స్ డిఫెండర్స్ పై యూనిక్ మ్యాథర్స్ జట్టు అత్యు న్నత ప్రతిభను కనబర్చి విజేతగా నిలిచి 2025-26 మ్యాథ్స్ చాంపియన్ షిప్ ని అందుకున్నారు. ఈ యేడు ఇంగ్లీష్ చాంపియన్ షిప్ పోటీలు 4/8/25 నుండి 10/12/25 వరకు విద్యార్థులను 8 జట్లుగా విభజించి (ఇంగ్లీష్ ఇనిస్టిగేటర్, ఇంగ్లీష్ గ్లాడియేటర్స్, ఇంగ్లీష్ ఆర్చర్స్, ఇంగ్లీష్ కమాండర్స్, ఇంగ్లీష్ స్పార్టెన్స్, ఇంగ్లీష్ వారియర్స్, ఇంగ్లీష్ నైట్స్, ఇంగ్లీష్ లాన్సర్స్) రోజు వారి పోటీలు జరిగాయి. చివరగా జరిగిన ఫైనల్ పోటీ లో ఇంగ్లీష్ గ్లాడియేటర్స్ పై ఇంగ్లీష్ ఇన్స్టిగేటర్స్ విజయం సాధించి ట్రోఫి ని కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా నాగారం సెరినిటీ పాఠశాల యాజమాన్యం కార్యక్రమం నిర్వహించిన గణిత ఉపాధ్యాయుడు ఉపేంద్ర రెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తూ సహకరించిన ఇన్నయ్య, ప్రణీత్ లను సత్కరించారు. అనంతరం మ్యాథ్స విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. బహుమతి ప్రధాన ఉత్సవంలో విశేష నైపుణ్యం కనబర్చిన విద్యార్థులను పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత అభినందనలు తెలియజేశారు.

# మర్పల్లి గ్రామ అభివృద్ధికి ఆహర్నిశలు కృషిచేస్తా

▶▶ మర్పల్లి గ్రామ సర్పంచ్ ఎం.రామేశ్వర్ ▶▶ గ్రామస్తులంతా సమానం ▶▶ అభివృద్దే నాలక్ష్యం



మర్పల్లి మేజర్‌న్యూస్ (డిసెంబర్22)మర్పల్లి గ్రామస్తులంతా నాకు సమాన మనీ ఎన్నికలల వేలనే పార్టీలు,రాజకీయమనీ నాకు గ్రామ ప్రజలంతా సమాన మని గ్రామాభి వృద్దే తన లక్ష్యమనీ మర్పల్లి గ్రామ సర్పంచ్ ఎం రామేశ్వర్ అన్నారు. మర్పల్లి మండలంలోని 29 గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు నేడు కొలువు తీరారు మర్పల్లి గ్రామ సర్పంచ్ ఎం రామేశ్వర్ మండల తహాశిల్దార్ పురుశొత్తం చేత ప్రమనాస్వీకారం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల వేలనే రాజకీయమనీ తర్వాత గ్రామస్తులంతా సమాన మనీ గ్రామ ప్రజలు ఏలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలనీ తన శాయశక్తుల అభివృద్ది కి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానసీఆయన తెలిపారు.ఎన్నికల సమయంలో మైనార్టీల కాలనీలలో తిరిగగా పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందనీవఌం పడుతే మురికి నీరు ఇండ్లలోకి వచ్చి చేరుతుందనీ వాటిని వెంటనే పరిష్కరిస్తానసీ ఆయన తెలిపారు తనకు గ్రామ ప్రజలు 5 సంవత్సరాల అధికారాన్నికట్ట పెట్టారనీ ఈకాలంలో హర్నిశలు కృషి చేసి స్పీకర్ గారి అశిశ్శులతలో,మరిన్ని నిధులు తీసుకొచ్చి గ్రామన్ని అభివృద్ది పథంలో నడిపిస్తానసీ ఆయన తెలిపారు.అభివృద్ధి సంక్షేమమే తన నినాదమనీ ఆయన తెలిపారు.వార్డుసభ్యులచే అధికారులు తహాశిల్దార్,పురుశొత్తం,కార్యదర్శీ లక్ష్మీకాంత్‌లు పాల్గొన్నారు.

# న్యూ లయోలా పాఠశాలలో ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలు




ధారూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 22)ః గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినం సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో ని న్యూ లయోలా పాఠశాల లో గణిత శాస్త్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులందరు గణిత నైపుణ్యాలను ప్రదర్శించారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి చేస్తా :గొల్లపల్లి సర్పంచ్ లొంక శ్రీనివాస్‌గౌడ్

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 22) ః గ్రామస్తుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని గొల్లపల్లి సర్పంచ్ లొంక శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ప్రమాణస్వీకారమహోత్సవం అనంతరం గ్రామస్తులనుద్దేశించి మాట్లాడారు. గొల్లపల్లి, ధర్మసాగర్ గ్రామాలాభివృద్ధికి ఆహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. గ్రామ ప్రజలు తనకు మరోసారి సర్పంచ్‌గా అవకాశం ఇచ్చారని, వారి నమ్మకాన్ని వమ్మూ చేయకుండా గ్రామస్తులకు అందుబాటులో ఉండి గ్రామ సమస్యలు పరిష్కరిస్తానన్నారు. గ్రామస్తులకు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ గుర్రాల హరితబోజిరెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు విఘ్నేశగౌడ్, కందికొండ లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

[redacted]

## పేదలకు ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందిస్తున్న సుంకిరెడ్డి అభినంధణీయులు

- మాడ్గులలో రెండోరోజుకు చేరిన ఐక్యతా ఫౌండేషన్ ఉచిత కంటివైద్య శిబిరం
- శిబిరాన్ని సందర్శించి సుంకిరెడ్డి సేవలను అభినందించిన టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి






మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 22): ఆర్థిక ఇబ్బందుల మూలంగా ఆధునిక వైద్యానికి నోచుకోని నిరుపేదలకు వేల రూపాయల విలువచేసే వైద్య పరీక్షలు, శస్త్రచికిత్సలను ఉచితంగా అందిస్తున్న ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి అభినంధణీయులని తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటి కార్యదర్శి, మాడ్గుల మాజీ ఎంపిపి సూధిని రాంరెడ్డి అన్నారు. ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి శుక్లాల తొలగింపుకు ఏర్పాటుచేసిన ఉచిత కంటివైద్య శిబిరాన్ని పేదలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈమేరకు మాడ్గుల మండల కేంద్రంలోని వాసవీ ఫంక్షన్‌హాల్లో ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చెన్నై శంకారా నేత్రాలయ సహకారంతో ఈనెల 21నుండి 29వరకు కొనసాగే ఉచిత కంటివైద్య శిబిరం సోమవారం రెండోరోజుకు చేరింది. ఈ శిబిరాన్ని అభ్యుధయ భారత్ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డి, మాడ్గుల సర్పంచ్ ముదెంటి రజితదేవయ్యగౌడ్, ఉపసర్పంచ్ సూధిని శరత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు సూధిని కొండల్‌రెడ్డి, ఆలంపల్లి సురేష్‌గుప్త, నాగిల్ల మాజీ సర్పంచ్ పల్లేటి జంగయ్య, మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, ఏఎమ్‌సి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు మసున విష్ణునేత, గౌని అరవింద్‌గౌడ్, అన్నెపాక కిరణ్, ఎన్ఎస్‌యుఐ నాయకులు మారపల్లి శివగౌడ్ తదితరులతో కలిసి టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి సందర్శించి కంటివైద్య పరీక్షల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు చెందిన 450 మందికిపైగా శిబిరాన్ని సందర్శించగా295 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి 19మందికి పైగా పేషెంట్లు కంటి శుక్లాల ఆపరేషన్లకి ఎంపిక చేశారు. అదేవిధంగా 227 మందికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం టిపిసిసి కార్యదర్శి రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత కొండల్‌రెడ్డిలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు అందుబాటులో ప్రముఖ నేత్రవైద్య నిపుణులు శంకర నేత్రాలయ వారిచే ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఏర్పాటుచేసిన ఉచిత వైద్య వైద్య శిబిరం పేదలకు మేలు చేకూరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోవివిధ గ్రామాల ప్రజలు, ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి :ఎమ్మెల్యే కాలె యాదయ్య

### -ముడిమ్యాల ప్రమాణస్వీకారంలో పాల్గొన్న ఎమ్మెల్యే





చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 22) ః కొత్త సర్పంచులు గ్రామాలాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో జరిగిన సర్పంచ్ ప్రమాణస్వీకారమహోత్సవంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొన్నారు. నూతనంగా సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన గౌడిచర్ల శ్రీనివాస్, ఉపసర్పంచ్ గోనె జంగారెడ్డి, వార్డు సభ్యులను శాలువలతో సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గ్రామస్తులకు నిత్యం అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. గ్రామస్తులు పాలకవర్గంపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరూ కలిసికట్టుగా గ్రామాభివృద్ధికి సహకరించాలని తెలిపారు. గ్రామాభివృద్ధికి ఎల్లప్పుడు తన సహాయసహకారాలు ఉంటాయని చెప్పారు. అనంతరం నూతన సర్పంచ్ గౌడిచర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.... ముడిమ్యాల గ్రామాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని, ప్రజలు నన్ను ఆశీర్వాదించి గెలిపించారని చెప్పారు. గ్రామస్తులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తానని తెలిపారు. గ్రామస్తులకు నిత్యం అందుబాటులో ఉండి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన గెలుపుకు కృషి చేసిన కాంగ్రెస్ నాయకులకు, గ్రామ పెద్దలకు, గ్రామస్తులకు రుణపడి ఉంటానని తెలిపారు. గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. అనంతరం ముడిమ్యాల సోసైటి చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.... ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో ముడిమ్యాల గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ముడిమ్యాల గేట్ నుంచి మేడిపల్లి వరకు డబుల్ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.రామాలయం నుండి కుమ్మెర గేట్ వరకు రోడ్డు మంజూరు కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే ముడిమ్యాల గ్రామం అభివృద్ధి సాధిస్తుందన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎంఈవో పురన్‌దాస్, డీసీసీ మాజీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ హరికిషన్‌రెడ్డి, మండల ఓబీసీసెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, మైనార్టీ అధ్యక్షులు వాజీద్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, హరిఫ్, నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

## మైసిగండిలో ఘనంగా సర్పంచ్, పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవం

కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 22): కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతిలో సోమవారం సర్పంచ్ జఠావత్ ప్రేమజవహర్‌లాల్‌నాయక్, ఉపసర్పంచ్, వార్డుసభ్యుల పదవీ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి హాజరై పదవీ ప్రమాణస్వీకార అనంతరం సర్పంచ్ ప్రేమజవహర్‌లాల్‌నాయక్, పాలకవర్గసభ్యులను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డుసభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## గ్రామస్తులకు అండగా ఉంటా

### -సర్పంచ్ తిప్పని మాధవిరాంరెడ్డి






చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 22) ః రేగడిఘనాపూర్ గ్రామస్తులకు అండగా ఉంటానని నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ తిప్పని మాధవిరాంరెడ్డి అన్నారు. రేగడిఘనాపూర్ గ్రామంలో జరిగిన ప్రమాణస్వీకార మహోత్సవంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడుపల్లి శ్రీకాంత్‌రెడ్డి, గుడుపల్లి సుమారెడ్డి, మల్గారి అంజిరెడ్డి, మల్గారి అలవేలు, మల్గారి డా.సాయితేజరెడ్డి, మల్గారి డా.చందనరెడ్డి, గ్రామస్తులు శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. గ్రామస్తులు తనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇచ్చిన హామీలను తీరుస్తానన్నారు. గ్రామస్తులకు నిత్యం అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ప్రత్యేకాధికారి రంజిత్, ఉపసర్పంచ్ ఈదులపల్లి మహేశ్వరిరాములు, నాయకులు రాజేష్, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

## నార్లకుంట సర్పంచ్‌కు బాల్యమిత్రుల ఘనసత్కారం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 22): కడ్తాల్ మండలం నార్లకుంట గ్రామపంచాయతి సర్పంచ్‌గా ఎన్నికైన రాంచందర్‌నాయక్‌ను సోమవారం 1989-90 ఎస్ఎస్‌సి బ్యాచ్‌కు చెందిన ఆయన బాల్యమిత్రులు ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా నార్లకుంట తాండ గ్రామపంచాయతి సర్పంచ్‌గా పదవీ ప్రమాణస్వీకారం అనంతరం రాంచందర్‌నాయక్‌ను వారు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమ చిన్ననాటి స్నేహితుడు గ్రామప్రథమ పౌరుడిగా ఎన్నికవ్వడం ఆనందంగా వుందని, నిజాయితీ, సేవాభావం కలిగిన రాంచందర్‌నాయక్ ఆధ్వర్యంలో నార్లకుంటతాండ గ్రామపంచాయతి సమగ్రాభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాంచందర్‌నాయక్ మిత్రులు వెంకటేష్, యాదయ్య, బిక్షపతి, సాయిలు, పాత్లావత్ లక్ష్మణ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యలు పరిష్కరించి పేరు ప్రతిష్టలు తీసుకరావాలి

★ బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్( డిసెంబర్ 22): ప్రజలు నమ్మకంతో గ్రామ ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకున్నందుకు ప్రజా సమస్యలను పరిష్కరించి మంచి పేరు ప్రతిష్టలు తీసుకరావాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని 12 బీజేపీ బలపరిచి విజయం సాధించిన పంచాయతీ నూతన పాలకవర్గాన్ని మండల బీజేపీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో మండలంలోని బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఇంద్రకంటి రవిందర్‌గౌడ్, బీజేవైయం నాయకులు డిల్లీ అనిల్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 22):మహిళ అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. జిహెచ్ఎంసి చార్మినార్ సర్కిల్, జల్ పల్లి శ్రీరామ కాలనీలో నివాసముంటున్న మెట్టు వినోద్ భార్య మెట్టు లక్ష్మి (29) ఒక ప్లాస్టిక్ బ్లౌజుల తయారీ కంపెనీలో పనిచేసేది. గత నెల నుండి ఆమె ఆరోగ్యం బాగాలేక ఇంట్లోనే ఉంటుంది. ఈనెల 22న ఉదయం 8:30 గంటలకు వినోద్ తన పిల్లలను పాఠశాలలో దింపి, పనికి వెళ్ళాడు. అదే రోజు ఉదయం 10 గంటలకు అతని భార్య తన తల్లితో దుకాణానికి వెళుతున్నానని చెప్పి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. ఆమె ఫోన్ నెంబర్ కూడా స్విచ్ ఆఫ్ అని ఉండడంతో కుటుంబ సభ్యులు ఆమె గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. ఒక సంవత్సరం క్రితం వినోద్ తన భార్య ఎవరో తెలియని వ్యక్తితో ఇన్స్టాగ్రామ్ కాల్ లో మాట్లాడుతున్నందున పెద్దల సమక్షంలో ఆమని మందలించారని, వినోద్ అతనిపై అనుమానం వ్యక్తం చేస్తూ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఇరాని జంగయ్య అను నేను

**- గుబ్బం పల్లి గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఇరాని జంగయ్య...**





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( డిశంబర్:22): సర్పంచ్ జంగయ్య గ్రామ పంచాయతీ ఏర్పాటు అయినప్పటి నుండి ఇప్పటి వరకు ఏడూ మంది సర్పంచులు పనిచేశారు అని ఆయన అన్నారు. నేను 8 వ సర్పంచ్ గా ఈ రోజుప్రమాణ స్వీకారం చేసినాను సర్పంచ్ జంగయ్య తెలిపారు. నన్ను సర్పంచ్ గా అత్యధిక మెజారిటీ తో పాటు వార్డు సభ్యుల ను కూడా గెలిపించిన ప్రతి ఒక్కరికీ నాయొక్క ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామాభివృద్ధికి ఎల్లవేళలా గ్రామ పెద్దల సలహాలతో ముందుండి గ్రామములోని అన్ని కాలనీలలో పర్యటించి అక్కడి సమస్యలు తెలుసుకొని అభివృద్ధి పనులు చేస్తానని హామీ ఇచ్చారు. నాకు మన షాద్ నగర్ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ స్థానిక ఎమ్మెల్యే శంకరన్న అండదండలతో గ్రామాభివృద్ధి చేస్తానని తెలిపారు. అలాగే మన జిల్లేడు- చౌదరి గూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలివేంద్రం పల్లి రాజు సహకారంతో గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు అదనంగా మంజూరు చేస్తానని స్థానిక ఎమ్మెల్యే శంకరన్న తెలిపారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ సర్పంచ్ జంగయ్య ను గ్రామ పెద్దలు మహిళలు అందరూ కలిసి కట్టుగా కృషి చేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ జంగయ్య గతములో ఉమ్మడి మండలం లో తల్లి బాలమ్మ ఎం పి పి గా అమే సారధ్యంలో ప్రధాన పాత్ర పోషించిన జంగయ్య కు మంచి అనుభవం ఉందని ఆయన తెలిపారు. సర్పంచ్ జంగయ్య కు మన ఎమ్మెల్యే శంకరన్న సారధ్యంలో గ్రామానికి అధిక నిధులు కేటాయించి గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే శంకరన్న హామీ ఇచ్చారు అని రాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కాముగారీ జగదీశ్వర్ రెడ్డి, పెద్ద శ్రీనివాస్ రెడ్డి, చిన్న శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎం పి టి సి బండిగోపాల్, మాజీ ఎం పి టి సి బండి లక్ష్మీనారాయణ, మాజీ ఎం పి టి సి, పులిమధి గోపాల్, మాజీ సర్పంచ్ బండి నిర్మల లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ పెద్ద కూర్వా కిష్టమ్మ మల్లేశ్, పెద్ద కురవా నర్సింహులు, గ్రామ బి సి సేన అధ్యక్షుడు పెద్ద కుర్వా రమేశ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మామిడిపల్లి నర్సింహులు, గ్రామ ఉపాధ్యక్షుడు బైరంపల్లి మల్లేష్, సి. కె. శ్రీనివాస్, సి కే. శేకర్, గూడూరు సంజీవరెడ్డి, కముగారీ వెంకటరెడ్డి, సంజీవ రెడ్డి, పి కే. నర్సిములు, నవీన్ రెడ్డి, ప్రశాంత్ గౌడ్, దేవేందర్ గౌడ్, ఉపసర్పంచ్ రజనీకాంత్, శివరాములు గౌడ్, పాండు గౌడ్, బాలయ్య గౌడ్, కరోబార్ శ్రీనివాస్ గౌడ్, కావాలి బుచ్చయ్య, కావాలి వెంకటయ్య, హారి, కే. ప్రశాంత్, కే. మిషలాబావ శత్యాయ్య, కే. మల్లేశ్, ఈ. చిన్న చెన్నయ్య, ఈ. గోపాల్, పి కే. గోపాల్, గుమాస్తా రమేశ్, చిన్న రమేశ్, సి కే రాములు, జిల్లేడు ఏల్లేస్వర్, వీరన్న పెట్ యాదగిరి గౌడ్, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.













శంకర్పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 22) శంకర్పల్లి మండలంలోని 22 గ్రామపంచాయతీలలో గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు మరియు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారాలు చేశారు. మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో అధికారులు నూతనంగా ఎన్నికైన సర్పంచులు మరియు వార్డు సభ్యులచే ప్రమాణ స్వీకారాలు చేయించారు.

# కడ్తాల్ గ్రామాభివృద్ధికి సంపూర్ణ సహకారం

- కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాలి
- సర్పంచ్, పాలకవర్గపదవీ

ప్రమాణస్వీకారోత్సవంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపి డాక్టర్ మల్లు రవి, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి




కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 22): కడ్తాల్ గ్రామపంచాయతి అభివృద్ధికి తమవంతు సంపూర్ణ సహకారం అందిస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎం.పి డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డిలు అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా గ్రామపంచాయతి నూతన పాలకవర్గం కృషిచేయాలని వారు కోరారు. కడ్తాల్ గ్రామపంచాయతి కార్యాలయ ఆవరణలో నూతన సర్పంచ్ రాయికంటి బిక్షపతి, ఉపసర్పంచ్ ఈరెడ్డి యాదగిరిరెడ్డి, వార్డుసభ్యుల పదవీ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపి డాక్టర్ మల్లు రవి, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై పదవి బాధ్యతలు చేపట్టిన నూతన పాలకవర్గాన్ని శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలు, తాండాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. కడ్తాల్ మండల కేంద్రానికి ముఖ్యంగా ప్రభుత్వ హాస్పిటల్, జూనియర్ కళాశాల, ప్రయాణికుల బస్టాండ్ వంటివి ప్రధాన అవసరాలను ముఖ్యమంత్రితో మాట్లాడి ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు గ్యారంటీలు, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డ్స్, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ పథకాలన్నీ కడ్తాల్ పట్టణ ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా తమ వంతు పూర్తి సహకారం అందిస్తామన్నారు. కడ్తాల్ పట్టణ అభివృద్ధికి రాబోయే రోజుల్లో ప్రత్యేక నిధులు తీసుకువచ్చి, రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ వంటి మౌలిక వసతులను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఉంచిన విశ్వాసమే ఈ ఘన విజయమని ఎమ్మెల్యే, ఎంపి, మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. సర్పంచ్ రాయికంటి బిక్షపతి మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి గెలిపించిన కడ్తాల్ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని గ్రామపంచాయతిలో పారదర్శక పాలన అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి అల్లాజీ, పదవీ ప్రమాణస్వీకారం చేసిన వార్డుసభ్యులు, కాంగ్రెస్, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్థులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ ప్రజాభవన్‌లో మహిళలకు వృత్తి విద్య సర్టిఫికెట్ల పంపిణీ

**"మహిళల సాధికారతే లక్ష్యం.. చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి"**





బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 22):మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ బడంగ్‌పేట్ ప్రజాభవన్లో జన శిక్షణ సంస్థాన్, రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో మహిళల కోసం ఉచితంగా నిర్వహించిన వృత్తి విద్యా కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్ల మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి చేతుల మీదగా పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరై,మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..వృత్తి విద్య మహిళలకు ఆత్మవిశ్వాసం, ఆర్థిక స్వావలంబనను అందిస్తుందని, పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి కుటుంబంతో పాటు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని కోరారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కోర్సులు నిర్వహించి మహిళలకు నైపుణ్యాలు అందిస్తూ సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న జన శిక్షణ సంస్థాన్ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.జన శిక్షణ సంస్థాన్ డైరెక్టర్ శ్రీరామ మోహన్ మాట్లాడుతూ..మహిళలకు ఉపాధి అవకాశాలు పెంచేలా భవిష్యత్తులో మరిన్ని శిక్షణ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, దీపికా శేఖర్ రెడ్డి, నాయకులు గట్టు బాలకృష్ణ, కాలనీ అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమం మహిళల్లో కొత్త ఉత్సాహం నింపిందని పలువురు అభిప్రాయపడ్డారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

జల్ పల్లి, మెజర్ న్యూస్ (డిసెంబర్ 22):విద్యార్థులు, యువత సైబర్ నేరాగాల ఉచ్చులో పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పహాడీషరీఫ్ సబ్ ఇన్స్‌స్పెక్టర్ ముహమ్మద్ ఫైజల్ అన్నారు. సోమవారం జీహెచ్ఎంసీ జల్ పల్లి సర్కిల్ వాదియే ముస్తఫా యూనిసన్ ఇంటర్నేషనల్ స్కూల్ లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో పహాడీషరీఫ్ ఠాణా ఇన్స్‌స్పెక్టర్ ఎస్. రాఘవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన పహాడీషరీఫ్ ఠాణా సబ్ ఇన్స్‌స్పెక్టర్ మాట్లాడుతూ. విద్యార్థులు తమ విద్యార్థి దశ నుండే సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, బెట్టింగ్ అప్స్, ఆన్ లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ ఫోన్ ద్వారానే 90 శాతానికి పైగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని, సైబర్ మోసాలకు గురికాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరిస్తూ, సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ ఫిర్యాదు చేయలని, అలాగే వేధింపులపై 100 కు డయల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ముఖ్యంగా యువత డ్రగ్స్, గుట్కా, గంజాయి సిగరెట్లు వంటి చెడు అలవాట్ల బారిన పడి తమ జీవితాలు నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. క్రమశిక్షణతో చదువుకొని పాఠశాలకు, తల్లితండ్రులకు మంచి పేరు తేవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ముహమ్మద్ అలీ సలీమ్, ప్రధానోపాధ్యాయులు ముహమ్మద్ అబ్దుల్ జలీల్, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# వెలగని లైట్లు... - శ్రీరామ కాలనీలో అందాకారం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 22):వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది, అధికారుల పర్యావేక్షణ లేక పలు ప్రాంతాలలో విద్యుత్ దీపాల సమస్య జటిలమై వీధుల్లో చీకట్లు కమ్ముకున్నాయి. జిహెచ్ఎంసి సర్కిల్ జల్ పల్లి డివిజన్ పరిధిలోని శ్రీరామ కాలనీలో వీధిలైట్లు వెలగక రాత్రివేళ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిర్వహణ విస్మరించడంతో కొన్నిచోట్ల రోజంతా వెలుగుతుండగా, మరికొన్ని ప్రాంతాలలో రాత్రివేళ చీకట్లు నెలకొంటున్నాయి.కాలనీలో అందాకారం నెలకొనడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన లైట్లు వెలుగులు పంచకపోవడంతో రాత్రి వేళలో వాహనదారులు భయంతో రాకపోకలు కొనసాగిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# సర్పంచ్ అనే నేను

## ▶▶ బాధ్యతలు చేపట్టిన కొత్త సర్పంచులు
## ▶▶ గ్రామాలాభివృద్దే తమ లక్ష్యం



చేవెళ్ల, మేజర్న్యూస్(డిసెంబర్ 22) : చేవెళ్ల మండలంలోని 25గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాదించిన సర్పంచులు సోమవారం ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఆయా గ్రామ ప్రత్యేకాధికారులు నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. సర్పంచ్ అనే నేను అంటూ మీర్జగూడ సర్పంచ్ పర్వేద సుష్మామల్లేష్, చన్వెల్లి సర్పంచ్ ప్రభాకర్రెడ్డి, అల్లవాడ సర్పంచ్ జుట్టు లావణ్యయాదయ్య, అంతారం సర్పంచ్ జుట్టు రామస్వామి, ఆలూర్ సర్పంచ్ కౌలంపేట భాగ్యశేఖర్గౌడ్, బస్తేపూర్ సర్పంచ్ లక్ష్మిశివరాజు, దేవరంపల్లి సర్పంచ్ బచ్చంగారి మనీలనరహారిరెడ్డి, ఈర్లపల్లి సర్పంచ్ ముత్తంగి లావణ్యరాజశేఖర్, గొల్లపల్లి సర్పంచ్ లొంక శ్రీనివాస్గౌడ్, గొల్లగూడ సర్పంచ్ చెవుల నిర్మలనర్సింలు, గుండాల సర్పంచ్ నక్క బుచ్చిరెడ్డి, హస్తేపూర్ సర్పంచ్ జ్యోతిభూపాల్,కమ్మెట సర్పంచ్ ముంద్రిక పద్మాకృష్ణాగౌడ్, ఖానాపూర్ సర్పంచ్ గజ్జగాని సింధూరవెంకటేశ్, కౌకుంట్ల సర్పంచ్ బార్లపల్లి మల్లారెడ్డి, కుమ్మెర సర్పంచ్ చెన్నోళ్ల అనురాధ అశోక్, ముడిమ్యాల సర్పంచ్ గౌడిచర్ల శ్రీనివాస్, నాంచేరి సర్పంచ్ పూలుమామిడి ఆశోక్, న్యాలట సర్పంచ్ బుచ్చయ్య, రావులపల్లి సర్పంచ్ గోటూరి రాంచెంద్రయ్య, రేగడిఘనాపూర్ సర్పంచ్ తిప్పని మాధవిరాంరెడ్డి, సింగప్పగూడ సర్పంచ్ ఇటికెపల్లి రవి, తల్లారం సర్పంచ్ కావలి లక్ష్మిప్రసన్నశేఖర్, తంగడపల్లి సర్పంచ్ పామెన రాములు, ఎన్కేపల్లి సర్పంచ్ మహిపాల్రెడ్డిలు ప్రమాణస్వీకారం చేపట్టిన బాద్యతలు స్వీకరించారు. గ్రామాలాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, గ్రామస్తుల నమ్మకాలను వమ్ము చేయకుండా గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని కొత్త సర్పంచులు ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రమాణ స్వీకారం చేసిన కొత్త సర్పంచుల పాలకవర్గాలను మాజీ జడ్పీటీసీలు మర్పల్లి మాలతీకృష్ణారెడ్డి, కాలె శ్రీకాంత్, చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు దేవర సమతావెంకట్రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మాజీ మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్లు శాలువలు,









పూలమాలలతో ఘనంగా సత్కారించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో హిమబిందు, ఎంఈవో పురన్దాస్, ఆయా గ్రామాల ప్రత్యేకాధికారులు ఉన్నారు.

# కొలువుదీరిన కొత్త సర్పంచులు

## - గ్రామాల్లో ప్రారంభమైన సర్పంచుల పాలన











కొందుర్గు, మేజర్న్యూస్(డిసెంబర్ 22): కొందుర్గు మండలంలోని 22 గ్రామ పంచాయితీలలో కొత్త సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి కొలువుదీరారు. కొందుర్గు మండల కేంద్రం సర్పంచ్గా చౌడపురం ప్రభాకర్, ఉప సర్పంచ్గా చిప్ప చంద్రశేఖర్,1వ వార్డు సభ్యులుగా కటికెం వెంకటేష్, 2వ వార్డు తంగెళ్లపల్లి నవీన్, 3వ వార్డు చీలం లింగం, 4వ వార్డు కావలి ప్రవీణ్, 5వ వార్డు కొమరబండ సునిత, 6వ వార్డు ఎం శ్రీకాంత్, 7వ వార్డు ఫర్హాత్ సుల్తానా, 8వ వార్డు బొజ్జిగారి శ్రీను, 9వ వార్డు పోమాల అనూష, 10వ వార్డు దుర్గని శ్రీను, 11వ వార్డు బొజ్జిగారి సువర్ణ, 13వ వార్డు కొమ్మారెడ్డి శ్వేత, 14వ వార్డు సద్దుల లక్ష్మీలు ప్రమాణ స్వీకారం చేశారు. తంగళ్లపల్లిలో సర్పంచ్గా జి చందన గోవర్ధన్ గౌడ్, ఉప సర్పంచ్గా దివిటి రాము, ఆగిర్యాలలో సర్పంచ్గా ఎరెడ్డి శేఖర్ రెడ్డి,ఉప సర్పంచ్గా మహేశ్, ఉమ్మెంత్యాల సర్పంచ్గా కమ్మదానం జ్యోతి శ్రీనివాస్రెడ్డి, ఉప సర్పంచ్గా పి లక్ష్మయ్య, పర్వతాపూర్ సర్పంచ్గా బోయ అశోక్, ఉప సర్పంచ్గా ఎం దామోదర్రెడ్డి, ముట్పూర్ సర్పంచ్గా కనకమామిడి అంజయ్య, ఉప సర్పంచ్గా మామిడిపల్లి సరిత, రేగడి చిల్కమర్రి సర్పంచ్గా ఎ శ్వేత, ఉప సర్పంచ్గా జె నరేందర్ జీ, పాత ఆగిర్యాల సర్పంచ్గా నాగం యాదమ్మ, ఉప సర్పంచ్గా కె శ్రీశైలం, శ్రీరంగాపూర్ సర్పంచ్గా బి రమేష్, ఉప సర్పంచ్గా ముస్తఫాలు ప్రమాణ స్వీకారం చేశారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, బిజేపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, షాద్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మెన్ సయ్యద్ సాధిక్, బి అశోక్రెడ్డి, తంగళ్లపల్లి మాజీ సర్పంచ్ గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారాలు

## 33 పంచాయతీలలో ప్రత్యేక అధికారుల చేత ప్రమాణ స్వీకారం



కందుకూరు, మేజర్న్యూస్(డిసెంబర్ 22):రెండు సంవత్సరాల తర్వాత గ్రామపంచాయతీలలో నూతన పాలకవర్గం కొలువు దీరింది. సోమవారం మండలంలోని 35 గ్రామ పంచాయతీలకు గాను జైత్వారం,రాచులూరు మినహా 33 గ్రామపంచాయతీల పాలకవర్గం ప్రత్యేక అధికారుల చేత ప్రమాణ స్వీకారాలు నిర్వహించారు.

★కందుకూరు సరికొండ పాండు, కొత్తగూడలో బొక్క సువర్ణ అంజిరెడ్డి, సాయిరెడ్డిగూడలో అనితకృష్ణ, జబ్బార్గూడలో మాసన్నగారి సతీష్రెడ్డి, మాదాపూర్లో బూర మాధురిదిలీప్ గౌడ్,తిమ్మాపూర్లో గానుగుపేట అంజమ్మ,పులిమామిడిలో ఎండి రమేష్,కొలనుగూడలో బీరప్ప,సార్లరావులపల్లి విస్లావత్ శ్రీనునాయక్, లేమూర్ ఎలుక మేఘనాథ్రెడ్డి, కొత్తూర్ మండల కృష్ణ, సరస్వతిగూడ కంబాలపల్లి గిరిజ విష్ణువర్ధన్రెడ్డి, బైరాగిగూడ పల్స కృష్ణ గౌడ్,గూడూరు దార కరుణశ్రీ, రాచులూరు తిరుమగల్ల సుమతల కృష్ణ, కటికపల్లి మేకం భాగ్యలక్ష్మి శ్రీకాంత్, ఆకులమైలారం ఎర్పుల నరేష్, దెబ్బడగూడ మల్లేపల్లి



బాల్రాజ్, గుమ్మడవెల్లి పల్స మహేష్ గౌడ్, బాచుపల్లి కొంతం సబిత యుగేందర్రెడ్డి, ధన్నారం మంద రమేష్, చిప్పలపల్లి లలితకుమార్,ముచ్చర్ల ఊటు పద్మ,బేగంపేట్ జాపాల పూజహరిబాబు, మీర్ఖాన్పేట్ అలూరి నరేష్, నేదునూరు కాసుల స్వాతిరామకృష్ణారెడ్డి, దాసర్లపల్లి టేకుమల్ల బాల్రాజ్ సర్పంచ్లుగా ప్రమాణస్వీకారం చేశారు.









# క్షేత్ర స్థాయి పరిశీలనలో శిక్షణ మున్సిపల్ కమిషనర్లు

ఆమనగల్లు మేజర్ న్యూస్ (డిసెంబర్ 22 )ఆమనగల్లు మున్సిపాలిటీలో సోమవారం శిక్షణలో భాగంగా ఇద్దరు శిక్షణ మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయి పర్యటన చేశారు. గ్రూపు వన్ ద్వారా నియమితులై శిక్షణలో భాగంగా ఆమనగల్లు మున్సిపాలిటీ కి కేటాయించబడ్డ ట్రైనీ గ్రేడ్ 2 మున్సిపల్ కమిషనర్ లు కావటి మల్లేశ్, సమ్రీన్ నాజ్ ఇర్షాద్ లతో కలిసి రివిజన్ పిటిషన్ కి సంబంధించి న క్షేత్ర స్థాయి పరిశీలన చేసినట్లు మున్సిపల్ కమిషనర్ శంకర్ తెలిపారు. కార్యక్రమంలో ఇంచార్జ్ మేనేజర్ ఆంజనేయులు, జూనియర్ అసిస్టెంట్ ఆఫ్రోజ్, బిల్ కలెక్టర్ లు సాయి, దశరథ్ పాల్గొన్నారు.



# అట్టాహాసంగా పంచాయతిపాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవాలు







మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 22): మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డుసభ్యుల పదవీ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమాలను అట్టాహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాడ్గుల మండల కేంద్రంలో నూతన సర్పంచ్ ముదెంటి రజితదేవయ్యగౌడ్, ఉపసర్పంచ్‌గా సూధిని శరత్‌రెడ్డి, కొత్తబ్రాహ్మణపల్లిలో సర్పంచ్ దుగ్గింపూడి మర్రెడ్డి, నాగిల్లలో సర్పంచ్ పాలకూర్ల సంతోషరాజుగౌడ్, ఇర్విన్‌లో సర్పంచ్ బావండ్లపల్లి కోటయ్య, ఉపసర్పంచ్ గాదెమోని దళపతిగౌడ్, వార్డుసభ్యులతో ప్రత్యేక అధికారి వేజన్న పదవీ ప్రమాణస్వీకారం చేయించారు. అదేవిధంగా చంద్రాయన్‌పల్లిలో సర్పంచ్‌గా సర్పంచ్ ఆమనగంటి రాధరమేష్‌రెడ్డి, కలకొండలో సర్పంచ్ నకిరెకంటి లక్ష్మమ్మబుచ్చయ్యతో పాటు వివిధ గ్రామపంచాయతిలలో ఆయా జి.పిల ప్రత్యేక అధికారులు, పంచాయతి కార్యదర్శులు నూతన పాలకవర్గసభ్యులతో పదవీ ప్రమాణస్వీకారం చేయించి బాధ్యతలు అప్పగించారు. ఈసందర్భంగా మాడ్గులలో టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్‌నేత సూధిని కొండల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరై నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, పాలకవర్గసభ్యులను పూలమాలలు శాలువాలతో సత్కరించగా ఇర్విన్‌లో మాజీ సర్పంచ్ గాదెమోని యాదయ్యగౌడ్, మాజీ వార్డుసభ్యులు గాదెమోని మల్లేష్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూధిని శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డుసభ్యులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా నాగిల్లలో నూతన సర్పంచ్ పాలకూర్ల సంతోషరాజుగౌడ్‌ను బిఆర్‌ఎస్ సీనియర్‌నేత ఉడుతల చలమందగౌడ్, మాజీ ఎంపిటిసి సురమల్ల సత్తయ్య, ఏఎమ్‌సి మాజీ డైరెక్టర్ సురమల్ల సుభాష్, బిఆర్‌ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు సురమల్ల చెన్నయ్య, బిఆర్‌ఎస్ నాయకులు, గ్రామస్థులు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా చంద్రాయన్‌పల్లిలో నూతన సర్పంచ్ ఆమనగంటి రాధరమేష్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులు గడుసు తానయ్య (అక్తర్) , గడిగె శివరాజ్‌గౌడ్, పలువురు నాయకులు, గ్రామస్థులు, మాజీ ప్రజాప్రతినిధులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కొత్తబ్రాహ్మణపల్లిలో మండల మాజీ కోఆప్షన్‌సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు, మాజీ ప్రజాప్రతినిధులు నూతన సర్పంచ్ దుగ్గింపూడి మర్రెడ్డి, ఉపసర్పంచ్, వార్డుసభ్యులతో పాటు పంచాయతి కార్యదర్శి సాయి ని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# శేరిగూడ గ్రామ సర్పంచ్‌గా నివేదిత ఇంద్రసేనారెడ్డి ప్రమాణ స్వీకారం

**-ఓటమి తట్టుకోలేకే మాపై కక్షపూరిత చర్యలు -గ్రామానికి ఉన్న మంచి పేరును నాశనం చేయడం బాధాకరం**

**-ప్రజా తీర్పుతోనే ఎన్నికల్లో విజయం -న్యాయస్థానాల తీర్పును గౌరవిస్తాం : శేరిగూడ సర్పంచ్ నివేదిత ఇంద్రసేనారెడ్డి**







శంకర్పల్లి మేజర్ న్యూస్ (డిసెంబర్ 23)...... సర్పంచ్ ఎన్నికల్లో ఓటమి తట్టుకోలేకే మాపై కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నారని శేరిగూడ సర్పంచ్ నివేదిత ఇంద్రసేనారెడ్డి అన్నారు. సోమవారం రోజున ఆమె శేరిగుడ గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వార్డు సభ్యులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమపై ఎన్నికల్లో ఓటమి చెందిన వారు కావాలని తమపై లేని నిందలు మోపుతున్నారని అన్నారు. తాము గ్రామ ప్రజల తీర్పుతోనే సర్పంచ్ గెలిచామని తెలిపారు. కులాల మధ్య చిచ్చు పెట్టడానికి గ్రామంలో కలిసి ఉన్న ప్రజలను విధ్వంసాలకు రెచ్చగొడుతున్నారని అన్నారు. తాము అన్ని కులాల వారు ఓటు వేస్తేనే సర్పంచిగా గెలిచామని తెలిపారు. మాజీ ఉపసర్పంచ్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ గతంలో గ్రామాన్ని పాలించిన వారు తమ తప్పిదాలను తప్పించుకోవడానికి తమపై ఆరోపణలు చేస్తున్నారని, తమపై చేసిన ఆరోపణలను నిరూపిస్తే ఎలాంటి శిక్షకైనా రెడీ అని అన్నారు. ఎన్నికల్లో అధికారులను పై అధికారులు నియమిస్తారని, ఎన్నికల అధికారంలో మార్చే శక్తి ఎవరికీ ఉండదని తెలిపారు. గతంలో గ్రామాన్ని పాలించిన వ్యక్తులు గత ఐదు సంవత్సరాలలో ఎన్నో అవకతవకలకు పాల్పడ్డారని, వారి చిట్టా మొత్తం తమ దగ్గర ఉందని అన్నారు. గ్రామంలో కులమతాలకు అతీతంగా తాము ఉంటామనీ, కావాలని కులాల మధ్య చిచ్చుపెట్టి తమపై లేనిపోని నిరాధారమైన అబండాలు వేస్తున్నారని అన్నారు. గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తేనే తాము సర్పంచ్గా గెలిచామని, గ్రామంలో కులాలకు అతీతంగా తమ పాలన ఉంటుందని అన్నారు. తాము గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. గతంలో గ్రామాన్ని పాలించిన వ్యక్తులు గొడవపడితే తానే స్వయంగా వారికి నచ్చజెప్పి గొడవలు కాకుండా చూసేవాడినని, ఈరోజు ఓటమి జీర్ణించుకోలేక ఇద్దరు కలిసి తమపై దాడులు చేస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో అవకతవకలు జరగాయని కోర్టుకు వెళ్లినవారు, కోర్టు తీర్పు వరకు వేచి చూడకుండా, ప్రమాణ స్వీకారం రోజు కూడా కావాలని గొడవ చేశారని తెలిపారు. గ్రామంలో జరుగుతున్న అన్నిటిని గ్రామ ప్రజలు గమనిస్తున్నారని, వారికి గ్రామ ప్రజలే బుద్ధి చెప్తారని తెలిపారు. గ్రామంలో కులాల మధ్య చిచ్చు పెడితే, గత పాలకులు చేసిన అవినీతి మొత్తం తన దగ్గర చిట్టా ఉందని, వారు చేసిన అక్రమ సంపాదనలను త్వరలోనే గ్రామస్తుల ముందు బయట పెడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలి

**– బార్ కౌన్సిల్, బార్ అసోసియేషన్ నాయకుల డిమాండ్**




ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 22) న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ఆమనగల్లు నుండి చలో సెక్రటేరియట్ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలోని రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్రను ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు హనుమంతరెడ్డి, ఫణీంద్ర, భార్గవ్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రతాపరెడ్డి, కార్తీక్, ఆమనగల్లు అధ్యక్షులు యాదిలాల్ మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. విధి నిర్వాహణలో ఎందరో న్యాయవాదులు దాడులకు గురయ్యారని, కొందరు దుండుగుల చేతిలో ప్రాణాలు కోల్పోయి వారి కుటుంబాలు అనాధలు అయ్యారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం చేపట్టిన పాదయాత్ర మండలంలోని అయ్య సాగర క్షేత్రం కు చేరుకోగా ఎస్ఐ వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకొని ముందస్తు అరెస్టు చేసి విడుదల చేశారు. కార్యక్రమంలో షాద్నగర్, ఆమనగల్లు బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# లార్డ్స్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సదస్సు




గండిపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 22)లార్డ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ లోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో పాంటెక్ సొల్యూషన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మరియు ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ సహకారంతో :రీఇమాజినింగ్ ది ఫ్యూచర్: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మెషిన్ లెర్నింగ్‌లో అత్యాధునిక ఆవిష్కరణలు అనే శీర్షికతో 15 డిసెంబర్ 2025 నుండి 20 డిసెంబర్ వరకు 6 రోజుల జాతీయ స్థాయి వర్చువల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్ డి పి) ను విజయవంతంగా నిర్వహించారు. ఈ ఎఫ్ డి పి యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ( ఏ ఐ ) మరియు మెషిన్ లెర్నింగ్ ( ఎం ఎల్ ) రంగాలలో తాజా అభివృద్ధులు, ఉద్భవిస్తున్న పరిశోధనా ధోరణులు మరియు వాస్తవ ప్రపంచ అనువర్తనాలపై పాల్గొన్న వారికి లోతైన అవగాహన కల్పించడం అని సంస్థ ప్రతినిధులు తెలిపారు . ఈ మేరకు వారు మాట్లాడుతూ.. సెషన్లు సిద్ధాంతాత్మక పునాదులు మరియు ప్రాయోగిక అవగాహనల సమతుల్య సమ్మేళనాన్ని అందించి.అధ్యాపకులు తమ బోధనా మరియు పరిశోధనా సామర్థ్యాలను మెరుగుపరుచుకునేలా చేశాయి అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో మొత్తం 11 మంది ప్రముఖ వక్తలు తమ విలువైన సేవలు అందించారు. వనరుల వ్యక్తులు జాతీయ సాంకేతిక సంస్థలు ( నీట్స్ ) ఐఐటీ హైదరాబాద్, ఉస్మానియా విశ్వవిద్యాలయం, హైదరాబాద్ విశ్వవిద్యాలయం ( హెచ్ సి యు) ప్రముఖ సంస్థలను ప్రాతినిధ్యం వహిస్తూ. విభిన్న అకాడమిక్ మరియు పరిశ్రమ దృక్కోణాలను అందించారు. ఎఫ్ డి పి కి విస్తృత స్పందన లభించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, బీహార్, ఒడిశా, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, తమిళనాడు మరియు పశ్చిమ బెంగాల్ వంటి పదమూడు రాష్ట్రాల నుండి మొత్తం 373 మంది అధ్యాపకులు నమోదు చేసుకున్నారు. వీరితోపాటు భారతదేశం వెలుపల నుండి ముగ్గురు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఇది ఈ కార్యక్రమం యొక్క విస్తృత పరిధి మరియు ప్రాధాన్యతను ప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమం అత్యంత సానుకూలమైన అభిప్రాయాలతో విజయవంతంగా ముగిసింది అని సంస్థ ప్రతినిధులు. సెషన్ల నాణ్యతను పాల్గొన్నవారు ప్రశంసించడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి సాంకేతిక మరియు పరిశోధన ఆధారిత కార్యక్రమాలను మరిన్ని నిర్వహించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ లోని జాయింట్ సెక్రటరీ సి.ఎ సయ్యద్ తన్వీర్ అహ్మద్, ప్రిన్సిపల్ డా. రవి కిషోర్ సింగ్, ఎఫ్ డి పికన్వీనర్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగాధిపతి డా. కె. నాగి రెడ్డి, కో-కన్వీనర్ డా. సూరజ్ ప్రకాశ్ యాదవ్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ బి. నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## కొలువుదీరిన పంచాయతీల పాలకవర్గంపండుగను తలపించిన పంచాయతీల ప్రమాణ స్వీకారోత్సవాలు

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (డిసెంబర్ 22 )గత రెండు సంవత్సరాలుగా ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగిన గ్రామపంచాయతీలు ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేసి గత వారం రోజుల కిందట ఎన్నికలు నిర్వహించగా సర్పంచులుగా ఎన్నికైన అభ్యర్థులు నేడు ప్రత్యేక అధికారుల నుండి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం గ్రామ పంచాయతీల నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకారోత్సవం సోమవారం గ్రామాలలో పండుగ వాతావరణాన్ని తలపించేలా సంబురంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమనగల్లు మండలంలోని మాలేపల్లి సర్పంచ్ గా తెలగమల్ల ప్రశాంతి రవికుమార్, పోలేపల్లి సర్పంచ్ గా జంతుక వెంకటయ్య, కొత్త కుంట తండా సర్పంచ్ గా నేనావత్ పత్య నాయక్, సింగంపల్లి సర్పంచ్ గా సాన మోని సత్యం తో పాటు మండలంలోని 9 గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారిచే ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు ప్రమాణం చేయించిన అనంతరం వారు పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ పంచాయతీలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి పార్టీల కతీతంగా ప్రజలు ముందుకు వచ్చి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

# గ్రామాల్లో కొలువుదీరిన పంచాయతీ పాలకవర్గాలు

### అట్టహాసంగా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారం





అబ్దుల్లాపూర్ మెట్,మేజర్ న్యూస్ (డిసెంబర్22): అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీల పాలకవర్గాలు సోమవారం అట్టహాసంగా కొలువు తీరాయి. ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు ప్రత్యేక అధికారుల సమక్షంలో ప్రమాణ స్వీకారాలు చేశారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు పంచాయతీ కార్యదర్శులతో కలిసి ప్రత్యేక అధికారులు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీలలో సభలు నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ గ్రామాల్లోని సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని పలువురు ప్రజాప్రతినిధులు హామీ ఇచ్చారు. సమిష్టి భాగస్వామ్యంతో ప్రజలు, అధికారుల సమన్వయంతో గ్రామ ప్రగతికి బాటలు వేస్తామని తెలిపారు. పార్టీలకతీతంగా గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని నూతన ప్రజాప్రతినిధులు కోరారు. వార్డుల్లో ఏ సమస్య వచ్చినా ప్రజలు వార్డు మెంబర్ గాని, తమ దృష్టికి గాని తీసుకొస్తే తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామని ఆయా గ్రామాల సర్పంచులు అన్నారు. గ్రామాభివృద్ధికి అధిక నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు తమ పాలకవర్గం పాటుపడుతుందని ఉన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ప్రజలు ఏ నమ్మకంతో అయితే తమకు ఓటు వేసి గెలిపించారో ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఐదేళ్లపాటు ప్రజా సేవకుడిగా పనిచేస్తామని సర్పంచులు హామీ ఇచ్చారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపరిచి సమస్యలు లేని గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఎన్నికల అప్పుడే రాజకీయాలు చేయాలి తప్ప గెలిచాక ప్రజాప్రతినిధులు గ్రామ అభివృద్ధిపై దృష్టి సారించాలని ప్రత్యేక అధికారులు నూతన పాలక వర్గాలకు సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామ ప్రగతికి బాటలు వేసేలా గ్రామ పాలకవర్గాల తీర్మానాలు చేయాలని వారు పేర్కొన్నారు. కలసి పనిచేస్తే ఏదైనా సాధ్యమవుతుందని ఎలాంటి విభేదాలకు తావు ఇవ్వకుండా సమిష్టి భాగస్వామ్యంతో ముందుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో శ్రీవాణి, ఎంపీఓ మధుసూదనాచారి, తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి, ఎంఈఓలు శ్రీనివాసులు, జగదీష్ , ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

## నందిగామలో మాక్ డ్రిల్ – పాల్గొన్న జిల్లా కలెక్టర్, అధికారులు



నందిగామ, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 22): విపత్తుల నిర్మూళన, ముందు జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సోమవారం నందిగామ మండలం నాట్కో మేకగూడలో నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, షాద్‌నగర్ ఆర్డీఓ సరిత, నందిగామ తహసీల్ధార్ సైదులు, ఎంపిడిఓ సుమతి, అడిషనల్ డిసిపి పూర్ణచందర్‌రావు, షాద్‌నగర్ ఏసిపి శ్రీకాంత్‌గౌడ్, నందిగామ సి.ఐ ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా విపత్తుల సమయంలో ప్రజలు అప్రమత్తంగా వుంటూ పాటించాల్సిన జాగ్రత్తలను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ నరసయ్య, ఎస్ఐలు దేవరాజ్, యాదయ్య, సత్యశిలరెడ్డి, నాట్కో ప్రతినిధులు సేఫ్టీ మేనేజర్ చౌదరి, స్టోర్ జనరల్ మేనేజర్ శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ కృష్ణారావు, మేనేజర్లు సత్యనారాయణ, సాంబశివరావు, డిఎం అండ్ హెచ్ఓ లలితాదేవి, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ విజయలక్ష్మి, డాక్టర్లు స్రవంతి, అంబిక, ఎం ఎల్ హెచ్ పి డాక్టర్లు, మెడికల్ స్టాఫ్, ఫైర్ ఆఫీఫర్లు , వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు మనోహర్ రెడ్డి, బి. శ్రీనివాస్, పి. జగన్, ఫైర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టైక్వాండో మాస్టర్ మైలవరపు వెంకటరమణ ను అభినందించిన మంత్రి వాకిటి శ్రీహరి



గండిపేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 22 ) జాతీయ 14వ పూమ్ సే టైక్వాండో ఛాంపియన్ షిప్ 2005 పోటీలలో తెలంగాణ రాష్ట్ర తరపున మైలవరపు వెంకటరమణ కాంస్య పథకం సాధించారు. 2025 డిసెంబర్ 12 నుండి 14వ తేదీ వరకు గచ్చిబౌలిలోని జిఎంసి బాలయోగి ఇండోర్ స్టేడియంలో జాతీయ టైక్వాండ్ పోటీలను నిర్వహించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల క్రీడాకారులు పాల్గొని ప్రదర్శనలు ఇచ్చారు. ఈ పోటీలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన మైలవరపు వెంకటరమణ కాశ పథకాన్ని సాధించడంతో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ తెలంగాణ టైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు గ్రాండ్ మాస్టర్ ప్రవీణ్ కుమార్ ను వైస్ ప్రెసిడెంట్ ఈ కిషోర్ కుమార్ ను మైలవరం వెంకటరమణ ని అభినందించి ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. టైక్వాండో జాతీయ పోటీలో తెలంగాణ రాష్ట్ర తరపున కాంస్య పథకం సాధించిన వెంకటరమణ అభినందించడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు

### -న్యాయవాది శివరాజ్ గౌడ్ చేవెళ్ల కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు



షాబాద్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 22) ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని నిస్వార్థ సేవతో గ్రామాభివృద్ధికి కృషి చేయాలి. సోమవారం నూతనంగా ఎన్నికై ప్రమాణ స్వీకారం చేసిన షాబాద్ మండలానికి చెందిన అన్ని గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లకు చేవెళ్ల కోర్టు బార్ అసోసియేషన్ సభ్యుడు శివరాజ్ గౌడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ ప్రజలు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయాలని, ప్రజాసేవను లక్ష్యంగా పెట్టుకుని నిస్వార్థంగా గ్రామాల సమగ్ర అభివృద్ధికి పాటుపడాలని కోరారు. నూతన ప్రజాప్రతినిధుల నాయకత్వంలో షాబాద్ మండలంలోని గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.

## శ్రీ గ్లోబల్ మైండ్స్ స్కూల్‌లో ఎడ్యుకేషన్ ఫెయిర్

"విద్యే భవిష్యత్తుకు బాట.. చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి"




బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 22):మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ నాదర్‌గుల్ డివిజన్ పరిధిలో శ్రీ గ్లోబల్ మైండ్స్ స్కూల్లో నిర్వహించిన ఎడ్యుకేషన్ ఫెయిర్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...విద్య అనేది వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ పురోగతికి కూడా పునాది అని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సృజనాత్మక ఆలోచనలు, నూతన ఆవిష్కరణల వైపు దృష్టి పెట్టాలని సూచించారు. ఇలాంటి ఎడ్యుకేషన్ ఫెయిర్‌లు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, విజ్ఞాన ఆసక్తిని పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు.
ఫెయిర్‌లో విద్యార్థులు రూపొందించిన సైన్స్ మోడల్స్, విజ్ఞాన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.
ఈ కార్యక్రమంలో దిండు శ్రీనివాస్ గౌడ్, గ్లోబల్ మైండ్స్ స్కూల్ విద్యాసంస్థల చైర్మన్ వట్నాల శ్రీనివాస్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిదేనని వక్తలు తెలిపారు.

## అల్మాస్‌గూడలో రహదారి సమస్యపై క్షేత్రస్థాయి పరిశీలన



బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 22):అల్మాస్‌గూడ గ్రామ పరిధిలోని జీహెచ్ఎంసీ 57వ డివిజన్లో, జయశంకర్ కాలనీ నుంచి విశాఖ నగర్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న వైస్సార్ నగర్ ఫేజ్%–%2 వద్ద వర్షపు నీరు నిలిచి రహదారి బురదమయంగా మారడంతో వాహనదారులు, వివిధ కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాలనీ వాసులు మా దృష్టికి తీసుకువచ్చారు.
ఈ నేపథ్యంలో శుక్రవారం కాలనీ వాసులతో కలిసి సమస్యాత్మక ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు ఆటంకం కలుగుతుండటంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పాఠశాల పిల్లలు, ఉద్యోగులకు రోజువారీ ప్రయాణం కష్టంగా మారిందని తెలిపారు. పరిశీలన అనంతరం బడంగ్ పేట్ సర్కిల్ అధికారులతో మాట్లాడి తక్షణమే సమస్యను పరిష్కరించే చర్యలు తీసుకుంటామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. నీటి నిల్వకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు రహదారి మరమ్మతులు చేపట్టాలని అధికారులను కోరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు నవారు మల్లా రెడ్డి, లక్ష్మయ గౌడ్, శ్రీనివాస్ చారి, శంకర్, గిరి, రాములు తదితరులు పాల్గొన్నారు. ఈ చర్యతో కాలనీ వాసుల్లో సమస్య పరిష్కారంపై ఆశలు చిగురించాయి.

## పోరెడ్డి లక్ష్మారెడ్డి మృతదేహానికి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నివాళి

బాలాపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 22): మీర్ పేట్ సర్కిల్ పరిధిలోని జిల్లెల్లగూడ గ్రామానికి చెందిన పోరెడ్డి లక్ష్మారెడ్డి సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ఆయన నివాసానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం లక్ష్మారెడ్డి కుమారులు పోరెడ్డి రాజేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డిలను పరామర్శించి, ఈ కష్టకాలంలో అధైర్యపడవద్దని, ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మీర్ పేట్ సర్కిల్ బీఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు అర్కల భూపాల్ రెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.